REGD. NO. A. 40 — ప్రతి 0-3-0 — శుక్రవారం 18-9-59

ఉదయాచలము

సంపుటి 31 : సంస్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు : సంపాదకుడు :: నెల్లూరు శ్రీరామమూర్తి : సంచిక 38

భావ తరంగాలు

**** మా రాజకీయ పరిశీలకుడు ****

ఏ. సి. రాజీనామా: ముఖ్యమంత్రి

—o—

ఇచ్చిన రాజీనామాను లేదని కప్పిపుచ్చి పత్రికలను నిందించడంకంటే, సర్దుబాటైపోయిందని చెప్పివుంటే ఎంత హుందాగా వుండేది?

శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డిగారి రాజీనామా వార్త పత్రికలు ప్రకటించిన వెలగోజుల తర్వాత, ఆంధ్రరాజధానిలో ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు పత్రికా విలేకరుల సమావేశంలో ప్రస్తావనకు వచ్చింది. సుబ్బారెడ్డిగారు రాజీనామా యివ్వలేదన్నా, ఆవార్త ఆధారరహితమైనదన్నా పరిపోయివుండేది. కాని అబద్ధాన్ని నిజంగా నమ్మించుటకు కొంత గట్టిగా చెప్పడం అనవసరమనుకున్నట్లున్నది మన ముఖ్యమంత్రిగారు. అందువల్లనే యీ వార్త గురించి పత్రికా విలేకరులు ప్రశ్నించినప్పుడు "కాదు" అనడంకాకుండా, వార్త ప్రకటించిన పత్రికలవారిని పరుషంగా మాట్లాడినట్లు మా హైదరాబాదు విలేకరి వర్తమానాన్ని బట్టి తెలుస్తున్నది.

అసలు రాజీనామా యిచ్చినవారిని ప్రశ్నించినప్పుడుగూడా యింత తీవ్రంగా ప్రతిస్పందించలేదు. హైదరాబాదు విలేకరులు ప్రశ్నిస్తే రాజీనామా యివ్వలేదని చెప్పారుగాని, నెల్లూరు విలేకరులమధ్యనుండి వివాదంలోకి దిగకుండా యుక్తియుక్తంగా తప్పించుకున్నారు శ్రీసుబ్బారెడ్డిగారు. ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు, సుబ్బారెడ్డిగారు రాజీనామా యివ్వలేదనిచెప్పి, హైదరాబాదు వారిని నమ్మిస్తే నమ్మించవచ్చునుగాని, నెల్లూరువారినిమాత్రం మోసగించలేరంటే, కితకొక్తి కాబోదు.

రాజకీయ కాయకులకు, అయినవానికి కానివానికి ప్రతికలవారిని నిందించడం, ఒక పెద్దజాడ్యం. తమకు యిష్టంలేని వార్తగాని, తమకు వ్యతిరేకమైన వార్తగాని ప్రకటించడం జరిగితే, అది యదార్థం కాదనో, అవశ్యమనో వక్రంగా చిత్రించడాన్తారు. ఈ లోపం ఒక్క ముఖ్యమంత్రిగారిదోషమేగాదు, ఏరాజకీయ కాయకునిదినికి అతీతుడు గాదేమో!

సుబ్బారెడ్డిగారి రాజీనామా కేవలం వ్యక్తిగతమైనది; పార్టీ ఆంతరంగిక వ్యవహారంగా వుండేవుండవచ్చు. కొన్ని విషయాల పట్ల ముఖ్యమంత్రి విధానాలతో విభేదించి శేషనో, వారి వైఖరి గిట్టకనో— ఎందువల్లనో సుబ్బారెడ్డిగారు రాజీనామా యిచ్చారు. వారి రాజీనామా ఖచ్చితంగా పరిశీలించదగినంత ముఖ్యమైనదికాదు అంటే అక్షేపణ లేదుగాని, అసలు రాజీనామా యివ్వలేదంటే అంగీకరించలేము. ఇంకా వారి రాజీనామా వుపసంహరణ జరగలేదని, వుపసంహరించే వుద్దేశ్యంగూడా సుబ్బారెడ్డిగారికి లేదనిగూడా నమ్మదగినవార్త. ఇదిగూడా కాదంటారు ముఖ్యమంత్రి!

సుబ్బారెడ్డిగారంటే సంజీవరెడ్డిగారికి యెక్కువ చనువు వుండవచ్చు. అందువల్ల వారి రాజీనామాను అంత తీవ్రంగా తీసుకొని వుండకపోవచ్చు. ఏమైనా సుబ్బారెడ్డిగారు వుపసంహరించుకోకుండా పోతారా అనే ధైర్యం వారికి వుండవచ్చు. చెప్పి వుపసంహరింపజేయగలనే నమ్మకం వారికి వుండవచ్చు. సుబ్బారెడ్డిగారి బెదరింపులు ప్రమాదకరమైనవి కాదనే అభిప్రాయంగూడా వారికి వుండే వుండవచ్చు. అందువల్ల సుబ్బారెడ్డిగారు రాజీనామా యిచ్చివున్నా యివ్వలేదనే భావం వారికి కలగడంలో ఆశ్చర్యమేమీ లేదు. బహుశా ఆ ధోరణిలోనే పత్రికలవారిని నిందిస్తూ, రాజీనామా యివ్వలేదని ముఖ్యమంత్రి చెప్పివుంటారేమో! ఎట్లజెప్పినా పత్రికలమీద సంజీవరెడ్డిగారి ఆగ్రహం అనుచితమైనది, ఔదార్యంలేనిదైనది, పత్రికలవారిని నిందించకుండా, 'ఏదో రాజీనామా ఇచ్చాను, దానినిగూర్చి అంత పట్టుబట్టలేదు, సర్దుబాటైపోయింది, అంతరంగిక మైన — ప్రజలకు అంత అవసరంలేని — యీ విషయాన్ని పత్రికలు ప్రకటించకుంటే బాగుండేది' అని ముఖ్యమంత్రి అనివుంటే ఎంతో హుందాగా వుండేది.

నిజమైన వార్తను ప్రకటించినా సహించలేని ముఖ్యమంత్రి నిరంకుశధోరణి విచారాన్ని కల్గిస్తున్నది.

*

ఆధీన సంస్థలుండగానే, అఖిలభారత కాంగ్రెస్ సంస్థంగూడా తన మహోన్నత స్థానాన్నుండి దినదినం దిగజారిపోతున్నది. రాష్ట్రాలలో ముఠాదృష్టితో, అధికార పిపాసతో, అవకాశవాదంగా జరుగుతున్న కూడా నూడాలకు అఖిలభారత కాంగ్రెస్ సంస్థం ఆమోదముద్రవేయడంతో, హైకమాండు తన అంతస్థునే పతనం చేసుకుంటున్నది. ముందు నిరాకరించి, తర్వాత అమోదించిన సేమ్‌లిస్టుపార్టీవారి కాంగ్రెస్ ప్రవేశం — అఖిలభారత కాంగ్రెస్ సంస్థం దుర్గతికి పరిపాటి నిదర్శనం. దీనివల్ల కర్తవ్యనిర్వహణ వదించి, తిరుగుబాటు కర్తవ్యం అధికమై, స్థానిక కాంగ్రెస్ కాయకులు నిరంకుశులయ్యే ప్రమాదం ఎక్కువగా వుంటుంది.

14 తేది జరుగనుండిన సోషలిస్టు డెమొక్రటిక్ పార్టీ సమావేశాన్ని దృష్టిలో పెట్టుకొని, కాంగ్రెస్‌లోనుండి బయటకు పోయిన వారు తిరిగివస్తే స్వాగతమని సంజీవరెడ్డిగారు బహిరంగంగా ప్రకటించారంటే, అందులో ఎంతి ఆవకాశవాదముందో, కాంగ్రెస్ ఎంత చుల్కన గాబడుతున్నదో ఆలోచించవచ్చు. సేమ్‌లిస్టుపార్టీవారి చేరిక హైకమాండు ఆమోదించరాదే, సంజీవరెడ్డిగారి యీ ప్రకటనకు దోహదమిచ్చింది. ఇది రాజకీయ దురంధరత్వమనుకుంటే పొరపాటు. ఇది, తన స్థానాన్ని, తన కాయకత్వాన్ని, తన అధికారాన్ని భద్రపరచుకొనుటకు, నుస్థిరంచేసుకొనుటకు కొందరు వ్యక్తులు కాంగ్రెస్ వంటి మహోన్నత కీర్తిని కళంకపరచడం, దాన్ని శక్తిహీనం చేయడం తప్ప వేరుగాదు.

—కొనవ 12 వ పేజీలో

గోదావరి ప్రళయము

గోదావరి తిరుగా విజృంభించి వికటాట్టహాసం చేస్తున్నది. భద్రాచలంనుండి, నరసాపురంవరకు మహాసముద్రమై పోయింది. కూళ్ల అనే గ్రామంవద్ద మూరు అడుగుల గండిపడి గ్రామాలను ముంచివేసింది. నది పొదవునా గ్రామాలు, పైర్లు అన్నీ నీటిక్రింద వున్నవి. ధవళేశ్వరం ఆనకట్ట పైన దాదాపు 19 అడుగుల నీరు ప్రవహిస్తున్నది. ఇంతవరకు — పడవ మునిగి ప్రాణాలు పోగొట్టుకున్న పదిమందితప్ప—జననష్టం లేదు.

ముఖ్యమంత్రి విమానంలో పరిస్థితినంతా చూచివచ్చారు. ఆ జిల్లావారైన విద్యామంత్రి అచ్చటే మకాంవేసి వున్నారు. ప్రభుత్వం ప్రజలను ప్రవాహాన్నుండి రక్షించడంలో చురుగా శక్తివంచనలేకుండా అహోరాత్రులు కృషిచేస్తున్నది. గోదావరి వంతెనపై రైళ్ళ రాకపోకలు ఆగిపోయినవి. కలకత్తా మెయిలుగూడా గుంతకల్లు మీదుగా త్రిప్పబడినది. 17 తేది మధ్యాహ్నంనుండి ప్రవాహం తగ్గుముఖం పట్టినట్లు వార్త.

హోటల్

గోకుల బృందావన్

బృందావనం, నెల్లూరు

క్రొత్త, సమర్థవంతమైన మేనేజిమెంటుక్రింద

ఈ నెల 19 తేదినుండి పునఃప్రారంభం

భోజన సెక్షన్‌తోపాటు కాఫీ సెక్షన్‌కూడ మరలా ప్రారంభించబడినది.

బోర్డింగు, లాడ్జింగు వసతులు యథాప్రకారం కలవు.

భోక్తలు, మా అభిమానులు యీ మార్పును గుర్తింప ప్రార్థన.

ప్రొప్రయిటర్,

గుండాల బాలకృష్ణారెడ్డి.

శ్రీమద్భాగవత కథలు

కొలకుల నారాయణరావు .. సావిత్రి

(7)
వామనుడు

బలియను దానవుడు విరోచనుని పుత్రుడు. అతడు మహాత్ములను, విప్రులను కరుణింపజేసి వారి అనుగ్రహమును పడసి దివ్యరథమును, దివ్యమాలను, ధనుర్బాణములను, కవచకాంచనాది ఆయుధములను వరములుగా సంపాదించెను. సమర్థమైన వరబలము సంపాదించిన బలి గర్వితుడై గొప్ప దండుతో సురపురముపైకి దండెత్తి దేవేంద్రుని అమరావతీ నగరమును ముట్టడించి సురల గుండెలు జల్లుమనునట్లు శంఖారావమును గావించెను. దేవేంద్రుడు బలి ముట్టడిని గ్రహించి కోటను దేవసేనను కాపుంచి దేవతాగురువైన బృహస్పతిని రావించి దానవుని పరిస్థితిని తెలియజేసి, "మహాత్మా! ప్రతియోగ్యశాలివలె ప్రజ్వరిల్లుచున్న పూర్వ వైరియగు ఈ బలిని నేడెట్లు జయింపగలము? మాకేమి త్రోవ? సెలవిండు," అని వేడుకొనెను. అంత సురగురువు సురేంద్రున కిట్లనియె, "దేవరాజా! ఈ దానవేంద్రుడు భృగు ప్రవరాదుల సన్నిధి నుండి దివ్యవరముల ప్రభావమును పొందియున్నాడు. ఇప్పట్టున మీరు వానితో పోరుసల్పిన మీకు పరాజయము తప్పదు. ఈ రాక్షసుని ఎదిరించుటకు హరి ఈశ్వరునకే తప్ప అన్యులకు శక్యము కాదు. కాన మీరీ సమయమున దేవపురము విడిచి ఎందైన దాగి తరుణముకొరకు వేచియుండుడు. ఏ విప్రబలమున ఈ రక్కసుడు విక్రమవంతుడయ్యెనో ఆ విప్రశాపముననే వీడు క్రుంగగలడు." అట్లు చెప్పిన బృహస్పతి పథ్యవాక్కులు విని ఇంద్రాది దేవతలు కామరూపులై కానలకు చని దాగిరి. బలిచక్రవర్తి సురవిసర్జితమైన అమరావతీపుర సింహాసనము నలంకరించి ముల్లోకములను తన వశంబు చేసికొని విశ్వవిఖ్యాతివడసి పెద్దకాలము రాజ్యము చేసెను. ఆ సమయమున భృగ్వాదులు అతనిచే శతాశ్వమేధ యాగంబులు చేయించిరి. ఆ కాలములో బలి రాజ్యమున యాచించువారు లేరు; ఎల్లరు సంపదలతో తులతూగుచుండిరి; సర్వప్రయత్నములు నిర్విఘ్నముగ సాగుచుండెను; శత్రువులు లేరు; బ్రాహ్మణులు సంతృప్తులైయుండిరి; వర్షములు సకాలమున కురిసి వసుధ పాడిపంటల భాగ్య సంపదలతో నిండి సంతుష్టులై సుఖముగా నుండిరి.

రాక్షసులు సురపురము నాక్రమింపగా దేవతలు రాజ్యమువీడి దాగియుండుటను గాంచి దేవమాతయగు నదితి కడుంగడు పరితాపము నొంది ఆ బాధవలన దుఃఖించుచుండగా నొకనాడు ఆమె పతియగు కశ్యప బ్రహ్మ సమాధినుండి లేచి ఆశ్రమమున కేతెంచి భార్య పూజాసత్కారముల స్వీకరించి దుఃఖార్తయై కృంగి వాడియున్న తన ఇల్లాలి మోముగాంచి యామెను చేరదీసి చిబుకమెత్తి ఇట్లడిగెను, "కాంతా! బ్రాహ్మణులు తృప్తిపొందియున్నారా? అతిథిపూజలు సక్రమముగా జరుగుచున్నవా? [illegible] హోమములు జరుపుచున్నారా? [illegible] ధర్మమార్గమును వర్తించుచున్నారా? [illegible] దానవిధులు [illegible] యాచకులను, సేవకులను, [illegible] కాంచుచున్నారా? ఎల్లెడ నతిథి సత్కారము సక్రమముగా జరుగుచున్నదే? నీబిడ్డలెల్లరు కుశలంబుకదా?" అనిన ప్రాణనాథునకు అదితి వగపుతో, "మహాత్మా! నా చెల్లెలు దితి బిడ్డలగు రాక్షసులు బలాఢ్యులై నా బిడ్డలను రాజ్యమునుండి తరిమి సురపురి నేలుచున్నారు. నా బిడ్డలు సుకుమారులగు భార్యాపుత్రాదులతో అడవులపాలై భ్రమ్మరుచున్నారు. బలి ముజ్జగములను జయించి సురలను హింసించుచున్నాడు. ప్రజలకు కన్నతండ్రివైన నీవీ కష్టమునుండి (?) రక్షించి దేవతల శోకమును వారించి దేవపురమును రక్షించవలసిన బాధ్యత నీపైనున్నది. మహానుభావా! తగిన ఉపాయమాలోచింపుము," అని ప్రార్థింపగా కశ్యపబ్రహ్మ ముహూర్తకాలము చింతించి దివ్యదృష్టితో భావికాలమున జరుగనున్న దానిని గ్రహించి గృహిణితో నిట్లనియెను. "జననము, జన్మభూమి ఎచ్చోటనో! జనకుడెవ్వడో! దాయాదులెవ్వరో! ఈ శరీర, సంసారములు లౌకికములు. ఇవన్నియు చాయమాత్రమే. సర్వము విష్ణుమాయ. కాన నీవు సర్వజగదంతర్యామియగు శ్రీహరిని సేవింపుము. దీనవత్సలుడగు జనార్దనుడు నీ ప్రార్థనముల నెల్ల నిచ్చును." అని సెలవిచ్చి కశ్యప ప్రజాపతి పయోభక్షణమను వ్రతంబు నుపదేశించి తద్విధానము నంతయు నదితికి తెలిగించెను.

పతి ఉపదేశప్రకారము నదితి పండ్రెండు దినములు హరిని ధ్యానించుచు పయోభక్షణవ్రతంబును కడుంగడు నిష్ఠతో నాచరింపగా చతుర్భుజాకారుడు శంఖ చక్ర గదాపాణియైన శ్రీమన్నారాయణుండామెకు ప్రత్యక్షమయ్యెను. అదితి యాదివ్యమూర్తిని గాంచి సంతోషాశ్రువులతో పులకాంకితయై శ్రీపతిని కొనియాడి ఇట్లనియె, "దేవా! దానవులు దేవతలను పాఱద్రోలి స్వర్గము నేలుచున్నారు. సొంత బిడ్డల వెతలనుగన్న నా కన్నకడుపు అప్పటినుండి దహించుకొని పోవుచున్నది. తండ్రీ! నా కడుపు శోకమును మాన్పి నన్ను కావుము." అట్లు దుఃఖార్తయైయున్న సురమాతను ఓదార్చుచు శ్రీహరి యామెకు, "అమ్మా! నీ భక్తికి మెచ్చితిని. నీ గర్భమున నేను జన్మించి నీ శోకమును, నీవారి వెతలను బాపుదును. నీకు పుత్రుడనై జన్మించుటకు నాకు పరమానందముగానున్నది. బలితో దానవులను చంపుటకు వీలులేదు కాని పాపోపాయముచే వానిని నిర్మూలించి రాజ్యమును మరల [illegible] కొందును. నీవిక చింతింపవలదు." అని సెలవిచ్చి అంతర్ధానమొందెను. దైవానుగ్రహమున నదితి గర్భమున [illegible] నవమాసములు నిండెను. అంత బ్రహ్మదేవుడేతెంచి అదితి గర్భమునమున్న శ్రీహరిని స్తుతింపగా భాద్రపద శుక్ల ద్వాదశి శ్రవణా నక్షత్రమున చతుర్భుజుడు శంఖ చక్ర గదాపాణి శ్రీవత్సవక్షుడు పీతాంబర కుండలధరుడైన శ్రీ మహావిష్ణువు వామనమూర్తియై ఉద్భవించెను. శ్రీహరి వామనావతారమును గాంచి దేవమహర్షి సిద్ధచారణ గంధర్వ కిన్నరులు పరమానందభరితులైరి. ఆకాశమునుండి పుష్పవృష్టి కురిసెను. వాద్యతాళములతో గంధర్వులు, కిన్నరులు, అప్సరలు నాట్యమాడిరి.

అనంతరము శ్రీపతి తన దివ్యరూపము నుడిగించి కపటవటుని రూపమును దాల్చి వామనబాలకుడై భిక్షాపాత్రను ధరించి బయలుదేరి తిన్నగా బలిచక్రవర్తి అశ్వమేధ యాగ వాటికకు చనెను. తేజోమూర్తియై చిట్టిచిట్టి అడుగులు వేసికొనుచు వచ్చుచుండిన పొట్టి బాపన బాలకునింగాంచి సభాసదులలో సంచలనము పుట్టెను. వామనరూపుడైన హరినింగాంచి ఆసీనులైయున్న భృగులు లేచి కుశలంబులారసి యాదరించిరి. సభకు విచ్చేసిన పొట్టి బ్రాహ్మణ బ్రహ్మచారినింగాంచి బలిచక్రవర్తియును నమస్కరించి ఉచితాసనమున కూర్చుండబెట్టి పాదములు కడిగి యా జలమును శిరమున జల్లుకొని భక్తిపూర్వకముగ నిట్లనియెను. "ఓ బ్రాహ్మణోత్తమా! నీరాక వలన నేడు నాజన్మ సఫలమయ్యెను. నీదర్శన భాగ్యమున ధన్యాత్ముడనైతిని. మీకు



గోవులో, కాంచనమో, రత్నములో, విత్తమో, రథములో, భూములో, గ్రామములో, కన్యలో ఏమి కావలయునో కోరుకొనుము." ధర్మయుక్తముగా పలికిన బలిచక్రవర్తి మాటలువిని వామనమూర్తి మిక్కిలి సంతసించి ఇట్లనియెను. "రాజా! నీవు ధర్మయుక్తంబుగా పలికితివి. నీ వంశమర్యాదను గారవించితివి. నీ తాతలందఱు మహాదాన కర్ములు. ప్రహ్లాదుడు మేల్బంతి. తొల్లి మీ మూడవతాత హిరణ్యాక్షుడు ముజ్జగములు జయించి భూతలమున నిరాటంకముగా గదాధరుడై సంచరించుచుండ విష్ణు వానిని పరిమార్చెను. అప్పుడతని సోదరుడు హిరణ్యకశిపుడు భ్రాతృహంతకుడైన శ్రీహరిపై నలిగి శూలాయుధముగొని భీకరమూర్తియై విష్ణు మందిరములోనికి చనుచుండ నారాయణుడు వాని విజృంభణను గ్రహించి వానినప్పుడు ఎదిరించి నిలచుటకు వీలుకాదని తలచి సూక్ష్మరూపముదాల్చి వాని నాసికా ద్వారమున వాని హృదయమునఁ జొచ్చి దాగుకొనెను. అంత హిరణ్యకశిపుడు విశ్వమంతయు కష్టోపాయముగ గాలించి హరి మడిసెనని తలంచెను. ఇట్టి మీ తండ్రి విరోచనుడు విప్రవేషమున వచ్చి తన్ను యాచించిన విబుధులకు వారి వాంఛ తెలిసియు తన ఆయువు నొసగి గొప్ప దాతయయ్యెను. నీవు సురలను ముల్లోకముల నేలుచుంటివి, మీ పూర్వులవలె దానగుణమును చాటితివి. దానవేంద్రా! నేను ఒంటరివాడను. నాకు సౌఖ్యమేల? నా మూడడుగుల మేరమాత్రము నాకు దానమిమ్ము. అదే నాకు బ్రహ్మాండము."

అతిస్వల్పముగా కోరుచుండిన వామనమూర్తి కోరికవిని బలిచక్రవర్తి ఆశ్చర్యపడి యా బ్రహ్మచారితో నిట్లనియె "విప్రోత్తమా! నీ మాటలు [illegible]. క్రీడామునకే [illegible] కేవలము పదత్రయము భూమిమాత్రమడిగి [illegible]. బాలకా! నీ జీవితమునకు కావలసిన భూఖండము దయచేయుదును. ఇచ్చెదను" అనిన వామను డిట్లు పలికెను, "రాజా! గొడుగు, జందెము, కమండలము దాల్చిన నాబోటి బ్రాహ్మణ బ్రహ్మచారికి భూములేల? సంపదలేల? వారిజాక్షులేల? నామాటప్రకారము నాకు పదత్రయము నొసగిన అదియే చాలును. అది యొసగినచో ఎట్టికష్టములైనను ప్రాప్తించిన [illegible] తృప్తినొందని మానవుడు సప్తద్వీపముల నొసగినను తనివినొందునా? ప్రాప్తించినదానితో సంతోషించువాడు ముల్లోకములలో పూజ్యుడగును. సంతోషి ఎల్లప్పుడు సుఖించును. అసంతుష్టునికి సంసారహేతువగును. సంతుష్టునికి ముక్తి లభ్యమగును. ఎప్పటికప్పుడు ప్రాప్తించిన దానితో తృప్తి చెందు సంతుష్టునికి తేజంబు వర్ధిల్లును. కావున ఓ రాజా! నీవు మహోదారుడవని పలుకుల నడుగుట ధర్మము కాదు. నా శక్తికి తగిన మూడడుగుల భూమినిమాత్రమిమ్ము" అనియడిగిన వామనునకు దానగుణదానవుడు మూడడుగుల మేర స్థలమునిచ్చుటకు సంసిద్ధుడగుచుండెను. అట్టితరి రాక్షసగురువగు శుక్రాచార్యుడు బలిని వారించుచు, "దానవేంద్రా! ఇతడు బ్రాహ్మణుడు కాడు. దేవతలకు మేలు చేయ అదితిగర్భమున జన్మించిన శ్రీహరి. అక్కటా! [illegible] తీర్చెదనని మాట ఇచ్చితివే! దితి సంతతికి ఉపద్రవము సంభవించెను. ఇతడు నీ ఐశ్వర్యలక్ష్మి నంతయు గొనిపోవును. ఒక అడుగున భూమి, ఒక అడుగున స్వర్గము నాక్రమించి గగనమంతయు నాక్రమించును. అట్టి ఎడ మూడవయడుగు నెక్కడిడెదవు? ఇచ్చెదనని మాటయిచ్చి ఈయకుండిన నరకంబు ప్రాప్తించును. ఏ దానమున తనకు నాశము వచ్చునో యది దానము కాదని శాస్త్రవేత్తలు వక్కాణింతురు. సర్వధనమును ఐదుభాగములుగా విభజించి కామమునకు, కీర్తికి, దానమునకు, అర్థమునకు, ఆశ్రితబృందమునకు సమముగానొసగు పురుషుడు ఇహపరముల సంసౌఖ్యములొందును. తన్ను మాలిన ధర్మము తగవుకాదు. ఆడిన మాటవలన సర్వముపోవుచున్నచో లేదని చెప్పుట అనృతము కాదు, స్త్రీలయందు, వివాహములందు, ప్రాణవిత్తమాన భంగములందు, భయపడిన గోవుల బ్రాహ్మణుల రక్షణమందు పాపభీతి లేక అనృతమాడవచ్చును. ఓ రాజా! ఇతడు త్రివిక్రమమూర్తియై బ్రహ్మాండమంతయు నాక్రమింపగలడు. కాన నామాటవిని ఈ బ్రహ్మచారికి ఏ దానమీయక పంపి వేయుము" అని హితంబు పలికెను.

అట్లు కులాచార్యుడు హితంబు పలుక బలిచక్రవర్తి యాగురున కిట్లనియె. "మహాత్మా! మీరు వక్కాణించినది సత్యము. ఎన్నడైన నా దానమిత్తునని తొల్లి వాక్రుచ్చి లోభమువలన లేదనుటకంటె మించిన పాతకమేదీ? [illegible]

—10వ పేజీలో

వార్తలు-వ్యాఖ్యలు

● చైనా దురాక్రమణ: ప్రధాని దృఢవైఖరి

చైనా ముందు మన భూభాగంనుండి వైదొలగాలని, యీ విషయంలో రాజీకి, మధ్యవర్తిత్వానికి, బేరాలకు అస్కారం లేదని ప్రధాని శ్రీ నెహ్రూ మనవైఖరిని స్పష్టంగా ప్రకటించారు. ప్రధాని విధానాన్ని పార్లమెంటు వుభయ సభలు ఆమోదించినవి.

● కమ్యూనిస్టులు "జయచంద్రు" లౌతారా?

చైనా దురాక్రమణపట్ల భారత కమ్యూనిస్టుల ధోరణి విపరీతంగావున్నది. అసలు సమస్యను దాటవేసి ఏవో నీతులు చెప్తున్నారువీరు. సంఘర్షణ తప్పకపోతే వీరు 'జయచంద్రు' లౌతారా?

● తిమ్మయ్య రాజీనామా: రక్షణమంత్రి విూనన్

తిమ్మయ్య రాజీనామా తిరుగా పస్తావనకు వచ్చింది. నెహ్రూ చెప్పే కారణాలను పార్లమెంటు సభ్యులు నమ్మలేకున్నారు. రక్షణ మంత్రి కృష్ణమీనన్ మీద అనుమానాలున్నవి. ఆ శాఖను ప్రధాని తీసుకోవాలని పెక్కుమంది కోరిక.



నెల్లూరు శ్రీ కస్తూరిదేవి విద్యాలయంలో 'రేబాల పట్టాభిరామరెడ్డి-సుజాతమ్మ హాస్టలు' నూతనభవనానికి ప్రవేశోత్సవం జరిపి వుపన్యసిస్తున్న విద్యామంత్రి శ్రీ పట్టాభిరామారావు. వేదికమీద విద్యాలయకమిటీ అధ్యక్షులు శ్రీ తిక్కవరపు రామరెడ్డిగారినిగూడా చూడవచ్చును.

చైనా దురాక్రమణ

ఇండియా — చైనా సరిహద్దుల సమస్య సామరస్య పూర్వకంగా పరిష్కారం కాగల దనే ఆశ కనుపించడంలేదు కదా మరీ జటిలమై పోయింది. ఇండియా ప్రభుత్వం శాంతియుత పరిష్కారానికి సుముఖత చూపుతున్న స్పటికీ, చైనాధోరణి కఠినమైనంగా వుండటం విచారకరమైన విషయం. చైనా మాటలలో, ధోరణిలో గర్వాంధకారము, అహంకారము తొంగిచూస్తున్నవి. ప్రస్తుత ఇండో — చైనా సరిహద్దులను గురించిన పాత ఒప్పందాలను అంగీకరించమనీ, మెక్ మాహన్ రేఖ (ఇండియా ఈశాన్యసరిహద్దు) చెల్లదనీ చెప్తూ, భారతదేశంలోని విశాల భూభాగాలను — దాదాపు 40 వేల చదరపుమైళ్ళ ప్రాంతాన్ని చైనాకోరడం భయాందోళనలను కల్గిస్తున్నది. అంటే దాదాపు హిమాలయ ప్రాంతాన్నంతటినీ తనకు దానంచేయమని చైనాకోరుతున్నది. చైనావాదనను అంగీకరించితే, భారత భౌగోళిక స్వరూపమే మారిపోగలదు. గొంతెమ్మ కోర్కెలకుతోడు, చైనా ఇండియాపై దుష్ప్రచారం సాగిస్తున్నది. ఇండియా దురాక్రమణదారని చైనా ప్రధాని చౌఎన్‌లై ప్రభృతి చైనానాయకులు నిందారోపణ చేస్తున్నారు. ఇక చైనాపార్లమెంటు సభ్యుల ఇండియా వ్యతిరేక ప్రసంగాలు, చైనా ముఖ్యనగరాలలో ఇండియా వ్యతిరేక ప్రదర్శనలు విచ్చలవిడిగా సాగుతున్నవి. వీటన్నింటినిబట్టి, ఇండియాతో విరోధానికే చైనా సంసిద్ధమౌతున్నదని స్పష్టమౌతున్నది.

ఇక మనదేశంలో, మన కమ్యూనిస్టు సోదరులు తప్ప, అన్ని రాజకీయ పక్షాలు, భారత ప్రజానీకమంతా ముక్తకంఠంతో చైనా దురాక్రమణను ఖండించడం గమనించదగిన విషయం. భారత ప్రధాని శ్రీ నెహ్రూగూడ చైనా దురాక్రమణపట్ల యిండియా ప్రభుత్వ వైఖరిని స్పష్టంచేశారు. చైనా దురాక్రమణను గట్టిగా ఖండించారు. చైనా ఆటసాగదని హెచ్చరించారు. ఆటుపోట్లు యెటు వాడినా, దేశం ఏమైపోయినాసరే చైనా గొంతెమ్మకోర్కెలను తీర్చకలేదని, చైనా సేనలు ముందు వైదొలగాలనీ, ఈ సమస్యపై రాజీకి గాని, మధ్యవర్తిత్వానికి గాని, బేరాలకు గాని అస్కారం లేదని, భారతభూమిపై చైనా సేనావాహినిని ముందరికొలల ఎదుర్కొనేటందుకు సంసిద్ధంగా వున్నవనీ, శ్రీ నెహ్రూ ప్రకటించారు. శ్రీ నెహ్రూ విధానాన్ని పార్లమెంటు వుభయసభలు ఏకగ్రీవంగా ఆమోదించినవి. యావద్భారతదేశమూ శ్రీ నెహ్రూను బలపరుస్తున్నది.

చైనా పాలకుల బెదరింపులవల్ల ఇండో చైనా సరిహద్దుల సమస్య పరిష్కారంకాదు. భారత్ భూభాగంనుండి చైనా సేనలు ముందు వైదొలగాలి; ఆక్రమించుకున్న భారత భూభాగాన్ని వదిలిపెట్టాలి. అప్పుడే యీ సమస్యపై రాయబారాలకు వీలుంటుంది.

కమ్యూనిస్టుల ధోరణి

చైనా దురాక్రమణను భారత ప్రజాకోటి ముక్తకంఠంతో ఖండిస్తుంటే, ఇండియా కమ్యూనిస్టులు చైనా గూఢచారులుగా ప్రవర్తిస్తూ, మాతృదేశానికి ద్రోహం తలపెట్టడం శోచనీయమైన విషయం. చైనా దురాక్రమణను, మన కమ్యూనిస్టులు స్పష్టంగా ఖండించ లేకపోవడమటుంచి, చైనాపట్ల కొంగ్రసు మరికొంత సానుభూతిగా భారత ప్రజాకోటి చైనా దురాక్రమణ విషయంలో ఆగ్రహావేశపరులౌతుంటే, కమ్యూనిస్టులు నోరు మెదపడంలేదు. ఇటీవల యిండియా కమ్యూనిస్టుపార్టీ దురాక్రమణ చేసినదన్నట్లుగా అస్పష్టంగా, సందిగ్ధంగా తీర్మానం చేశారు. ఈవారం లోక్‌సభలో కమ్యూనిస్టు నాయకుడు డాంగే ప్రసంగిస్తూ చైనా దురాక్రమణ విషయాన్ని ప్రస్తావించక చైనామీద వ్యతిరేకప్రచారం చేస్తున్నదని వాపోయారు. 'పంచశీల'ను విడనాడుటకు ప్రధాని శ్రీ నెహ్రూమీద వత్తిడి చేస్తున్నారనీ, రక్షణశాఖ మంత్రి శ్రీ కృష్ణమీనన్‌ను బర్తరఫ్ చేయించాలనీ, కమ్యూనిస్టుపార్టీని నిషేధింపచేయాలనీ, ఆలాచేయాలని చూస్తున్నారనిచెప్పి అసలుసమస్యను దాటవేయడం హాస్యాస్పదంగా వుంది. చైనాప్రభుత్వ ప్రతినిధివలె, డాంగె యిండియాపై చైనా దాడి చేయదని హామీ యిచ్చారు. చైనా సరిహద్దులకు సమీపమైన ప్రాంతంలోవున్న సిలిగూరి అనే వంగదేశపట్టణంలో కమ్యూనిస్టులు, చైనా సైన్యాల దురాక్రమణను సమర్థిస్తూ, చైనా సైన్యాలను విమోచనదళంగా ఆహ్వానిస్తామని చెప్తున్నారంటే, కమ్యూనిస్టులు ఎంతటి దేశద్రోహానికి తలపెట్టారో వెల్లడౌతున్నది. మన కమ్యూనిస్టులు మాతృదేశ రక్షణను వీడి, విదేశీ (చైనా రష్యా) ఏజెంట్లుగా వ్యవహరించుటకే నిశ్చయించుకున్నారని స్పష్టమౌతున్నది. చైనా సైన్యాల సహాయంతో యిండియాలో రాజ్యాధికారాన్ని పొందాలనే మనుద్దేశ్యం మన కమ్యూనిస్టులకున్నది. చైనాతో మనకు యుద్ధమంటూ సంభవిస్తే, (సంభవించగూడదని అందరి ఆకాంక్ష) మన కమ్యూనిస్టులు "జయచంద్రుని" పాత్రను వహిస్తారనుటలో ఎట్టి సందేహంలేదు. ఈనాడేకాదు, మొదట్నుంచి కమ్యూనిస్టులు రష్యా ఏజెంట్లుగా వ్యవహరిస్తున్న విషయం లోకవిదితమే. ఈ విదేశీ ఏజెంట్లపై గట్టి చర్య జరపడం అవసరం.

తిమ్మయ్య రాజీనామా

మరలా యీ వారం భారత సైనిక దళాధ్యక్షుడు జనరల్ తిమ్మయ్య రాజీనామా వెలుగులోకి వచ్చింది. తిమ్మయ్య రాజీనామా యివ్వడానికి గల ప్రబల కారణాలను, పత్రికల విలేకరులు, పార్లమెంటులోని అన్ని పార్టీల సభ్యులు పరిశోధింపుచునే వున్నారు. తిమ్మయ్య రాజీనామాలేఖ పని సంస్థలలో కూడిన ప్రాముఖ్యతకే, అందులో విశేషాలున్నవని అందరి విశ్వాసం. ప్రధాని చెప్పినట్లు అల్పమైన, సాంకేతిక ప్రవృత్తి విభేదాలు మాత్రంకావు. తిమ్మయ్య, కృష్ణమీనన్ గారల మధ్య స్నేహ

—10వ 12వ పేజీలో

బీహారు-2

బుద్ధ చరిత్రకు ఎర్రరంగుపూసిన చైనా కమ్యూనిస్టుల వింత కథ!

* శ్రీ వెన్నెలకంటి రాఘవయ్య *

బీహారులో ఏ రాతిని కదిలించినా ఏ చెట్టును పలకరించినా బౌద్ధ చరిత్రను వల్లివేయకపోదు. బుద్ధుడు రాకుమారుడు, శాక్యముని. అతనితండ్రి శుద్ధోధనుడు రాజా చిన్నప్పటినుంచి దుఃఖాన్ని చూడనీయకుండ కుమారుణ్ణి కాపాడాడు. ఒకనాడు రాజవీధుల్లో రాకుమారుడు రథారూఢుడై పోతుండగా ముసలి రోగినిచూచి మనశరీరానికి ఎందుకు దాపరించినవి? నాకుగూడ అట్టి అసహ్యకరమైన గతిపట్టునుందా? అని రథాన్ని నడిపేవానిని అడిగాడు. ఆతడు ఆవునని చెప్పగానే రాజపుత్రుడికి మనోవికారం కలిగింది. సౌన్నార్యకు సంసారంపైన విరక్తికలిగింది. రాత్రిపూట నిద్రించుచుండిన భార్యను బిడ్డనువదలి అరణ్యాలకు పోయినాడు. నాటినుండి ఆయన పేరు బుద్ధుడు — ఇదీ చరిత్ర తెలిసిన వారికందరికి చిరకాలమునుండి తెలిసిన విషయము.

నిజము ఇట్లుండగా పిల్లిని పుల్లిని, పుల్లిని పిల్లిని చేస్తుండే చీనా కమ్యూనిస్టులు వింతకథ అల్లి బుద్ధచరిత్రకు ఎర్రరంగుపూసి ఎర్ర ప్రపంచమంతట ప్రస్తుతం ప్రకటిస్తున్నారు. వీరి విశ్వామిత్ర సృష్టిప్రకారం "శాక్యముని అనే బుద్ధుడు ప్రజలను పీడించుకొని తింటూవుండే మిడికేలపు రాజా శుద్ధోధనుని కుమారుడు. తండ్రి కొడుకులు చిన్నచిన్న దేశాలను కబళించి పెద్దవారై ప్రజలను పీడిస్తూ వుండినారు. జనం తిరగబడ్డారు. శాక్యముని ఓడిపోయి ప్రజలకు భయపడి మరొక్కడికి పోలేక అడవుల్లోనూరాడు. అక్కడ బౌద్ధమతాన్ని స్థాపించాడు. అతని బోధలవల్ల ప్రజలు నిర్వీర్యులైనారు. సోమరులైనారు. చేయునదిలేక అతనికి లోబడ్డారు. మళ్ళీ అతనికి ప్రజల్లో పలుకుబడి హెచ్చింది. వారిపైన పెత్తనాన్ని చెలాయించాడు" ఇదీ యీ మానవస్థపు కమ్యూనిస్టుల చారిత్రక ఖూనీ. దీన్నికూడ నమ్మేవారు మనదేశంలో లేకపోరు — ద్రవిడకళగం రామస్వామి నాయకరు రామలక్ష్మణులను క్రూరులనుచేసి సీతను లక్ష్మణునితోను రావణునితోను రంకుకట్టాన్ని అంటగట్టి "గీమాయణం" వ్రాసినట్లు.

ఈ కథఅంతా నిజమని, చరిత్రలోకూడ వ్రాయబడి వున్నదని ఎర్రనాయకులు తమ పత్రికల్లో ప్రకటించారు. ఏ చరిత్రలో వ్రాశారో! — కట్టుకథలను అల్లే కార్ట్‌ముండ్ కారేవాకే తెలియవలెను. పాపం నిరపరాధియైన శాక్యమునికి ఈ పంచమాంగదళంవల్ల ఎంతగతి పట్టినది?

గిరిడీ మైకాగనులు

గిరిడీ మైకాపైన్లు నూమారును తలతన్ని పట్టిక విసరుతాయి. గనులంటలకన్నా కాపులు బీహారురాష్ట్రంలోని హజారీబాగు జిల్లాలోకూడ మైకా వ్యాపారాన్ని సాగిస్తు

—10వ 12వ పేజీలో

పల్లెలు ★ ★ ★

● 'పార్వతీ కళ్యాణం' చిత్రంచూచి శివధ్యాన నిమగ్నయై విశేషంగా ప్రజల నాకర్షిస్తున్న వెంకటగిరి యానాది యువతి

● మొగళ్లూరులో స్ఫోటకం: ముగ్గురు మరణం

వెంకటగిరి శివభక్తురాలు

ఇటీవల శివ భక్తులతోకూడా ఆడుతూ పాడుతూ "పార్వతీ కల్యాణం" చిత్రం చూచుటకు పోయిన ఒక యానాది యువతి, ఆ చిత్రంలోని పార్వతి తపస్సు చూచి పూర్తిగా మారిపోయింది. సినిమా వదలిన తర్వాత "ఓం నమశ్శివాయ" మంత్రాన్ని ఎడతెగక వుచ్చరిస్తూ, వరిగా ప్రవర్తించాన్ని మరచిపోయి, భక్తిపారవశ్యతలో మునిగి పోయింది. మరునాటినుండి పట్టణంలోని ఏటిలో స్నానంచేసి, తడిగుడ్డలతోనే ఒక బండపై తపోదీక్షనవలంబించింది. అన్నపానాదులు మానివేసింది. రోహిణీ కార్తె నిప్పులుచెరగు ఎండలోకూడా కాలి పోతున్న ఆ బండ, శివపారవశ్యంలోవున్న ఆ యువతికి, చల్లనితోటవలె వుండినది. ధ్యాననిష్ఠనుండి ఆ యువతిని మరలించుటకు ఆమె బంధువులు విఫలప్రయత్నంచేశారు. గొడ్డలాబాలలోని పార్వతి తపస్సును మించిన యీ యానాదియువతి కఠోర తపోనిష్ఠ జేలాదిజనాన్ని ఆకర్షించింది. ఆమె ఒక దేవతగా ఆరాధింపబడుతున్నది. పూజలు చేసేవారు, కానుకలు కట్టేవారు లెక్క లేదు. అది యీనాడు ఒక పుణ్యస్థలం.

ప్రజలపై సినిమాల ప్రభావం ఎంత గాఢమైనది తెలుసుకొనుటకు యీ ఒక్క సాదృశ్యం చాలు! —ఓ. వి.

మొగళ్లూరులో స్ఫోటకం: ముగ్గురు మరణం

నెలరోజులనుండి యీ గ్రామంలో స్ఫోటకం వ్యాపించి, పదిరోజులక్రితం ఒక 15 సంవత్సరాల కన్య, 10 సంవత్సరాల బాలిక, 8 నెలల బాలుడు మరణించడం జరిగింది. ఆరోగ్యశాఖవారు వచ్చి కొన్ని పలహాలిచ్చి పోయారుగాని, వ్యాధి నివారణకు తగ్గ ముఖం పట్టలేదు. గ్రామస్థులను యితర గ్రామాలకు పోనివ్వడం గాని, యితర గ్రామస్థులను యీ గ్రామానికి రానివ్వడంగాని జరగడంలేదు. జిల్లా ఆరోగ్య శాఖవారు యిచ్చట మకాంచేసి వ్యాధినివారణకు తీవ్రంగా కృషిచేయవలెను. —షేక్ మస్తాన్.

కనిగిరి ఆకలియాత్ర

కలెక్టరు యిక్కడ మకాంచేసి వుండగా, వారివద్దకు ఒక ఆకలియాత్ర ప్రశాంతంగా జరుపబడింది. ఇందులో అందరూ పాల్గొన్నారు. ఆహారపదార్థాలు, నిత్యజీవితావసర వస్తువుల ధరలు పెరిగిపోయి, సామాన్య ప్రజల జీవితం దుర్భరంగావున్నదనీ, ఈ ధర

—కొరవ 10వ పేజీలో

సారాయికాస్తూ, కుండబద్దలై ఇద్దరు దుర్మరణం

నరుకూర్లో దుస్సంఘటన

నెల్లూరు తాలూకా నరుకూరులో ఒక గమళ్లయింటిలో 11 తేది దొంగతనంగా సారాయి కాస్తుండగా, బట్టికుండ బ్రద్దలై, కాస్తుండిన తాతయ్య (45), జోగెరమ్మ (35) అనువార లపై కాగుతున్న సారాయి పడి ఒడలు తీవ్రంగా కాలి, వెంటనే నెల్లూరు పెద్దాస్పత్రికి తీసుక రాబడి; యిచ్చట మరణించారు.

నరుకూరు దొంగసారాయి వుత్పత్తికి ప్రసిద్ధిచెందిన ప్రధాన కేంద్రమంటారు!

పంచాయతీ ఎన్నికలు

ముంగలదొరువు

నెల్లూరు తాలూకా ముంగలదొరువు పంచాయితీకి – 5 తేది శ్రీయుతులు దువ్వూరు ముస్లకృష్ణారెడ్డి, కోటేటి కృష్ణయ్య, కోటేటి పెంచలయ్య, ఇంగిరాల రాఘయ్య, గుండా బత్తిన పెంచలయ్యగారలు సభ్యులుగా ఎన్నికయ్యారు.

మాముడూరు

4 తేది ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. దువ్వూరు రెడ్డి పుల్లారెడ్డి, బసవు సుబ్బరామయ్య, రావూరు ఆదెయ్య, షేకు చినమహబూబు సాహెబు, మాముడూరు మునెయ్య, పొర్లపల్లి యానాదిరెడ్డి, అట్ల నరసయ్యగారలు సభ్యులు.

మొగళ్లూరు

పంచాయతీ ఎన్నికలలో వచ్చిన అధికారులు పాత అధ్యక్షునికే పార్టీగానిర్వాహకుని ఆరోపిస్తారు గ్రామస్థులంతా. ఆ యిపోయిన తర్వాత చింతించి ఏమిలాభం?

విరువూరు

ఆత్మకూరు తాలూకా విరువూరు పంచాయితీకి శ్రీయుతులు కొల్లి పిచ్చిరెడ్డి, కొల్లి దశరథరామరెడ్డి, గొట్టిగుండాల వేణుగోపాల రెడ్డి, పందిళ్ళపల్లి పెంచలరెడ్డి, కొల్లి వెంకట కృష్ణారెడ్డి, కొల్లి చిన్న వెంకటసుబ్బారెడ్డి, కొప్పాల సుబ్బయ్యగారలు ఎన్నుకోబడ్డారు.

గుడిపల్లిపాడు

5 తేది ఎన్నిక జరిగింది. బొడ్డుల చినవెంచు రామయ్య, కముజుల మల్లయ్య, కముజుల సుబ్రహ్మణ్యం – నారాయణరెడ్డిపేట; పాకాల వెంకటాద్రినాయుడు, షేక్ ఖాదర్ బాషా, రావినూతల యానాదయ్య (రిజర్వుడు) – గుడిపల్లిపాడు; చేబ్రోలు రమణారెడ్డి, కోడూరు రమణారెడ్డి–కోడూరుపాడు, సభ్యులు.

ఒక్క కోడూరుపాడు రెండు స్థానాలకు మాత్రం ఎన్నికలు తీవ్రంగాజరిగి, పై యిరువురు గెల్చారు.

ఇందుకూరుపేట

పోటీ వుంటుందని పురుషాలు మొదట అనుకొన్నగాని, కడకు రాజీగా నిష్పోటీగా 9 తేది జరిగిపోయింది.

—కొరవ 8వ పేజీలో

సహకార వ్యవసాయంవల్ల ఉప్పు ఉత్పత్తి క్షీణిస్తుంది!

—0—

అది ఆచరణయుక్తము, ఆచరణసాధ్యము కాదని నెల్లూరు సహకారవాదుల సమావేశ తీర్మానం

నెల్లూరు కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు అధ్వర్యాన, బ్యాంకు భవనంలో, 5 తేది, సహకార వ్యవసాయాన్నిగూర్చి గోష్ఠిజరిగింది. పెక్కుమంది సెంట్రల్ బ్యాంకు డైరెక్టర్లు, రూరల్ బ్యాంకు, వివిధ పరపతి సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. శ్రీ ఒక్వేటి విశ్వనాథరావుపంతులుగారు అధ్యక్షతవహించారు.

సుదీర్ఘచర్చల అనంతరం సహకార సమష్టివ్యవసాయం ఆచరణయుక్తము, ఆచరణ సాధ్యము కాదని; అది అధికోత్పత్తికిబదులు, వున్నవుత్పత్తిని క్షీణింపజేస్తుందని అభిప్రాయపడుతూ, యీ సమష్టిసహకారవ్యవసాయప్రయత్నాన్ని విరమించవలసిందిగా ఈసహకారవాదుల సమావేశం ముక్తకంఠంతో కోరుతూ తీర్మానించింది. దీనికిబదులు, వ్యవసాయదార్లకు మంచివిత్తనాలు, ఎరువులు, వ్యవసాయ పరికరాలు, సాంకేతిక సలహా, మార్కెట్ సౌకర్యము, ఋణ సహాయం లభింపజేయుటకు మెరుగైన వ్యవసాయ సంఘాలు లేక సేవా సహ

—కొరవ 10-వ పేజీలో

ఆయుర్వేదౌషధములు.
శాస్త్రీయముగాను, నమ్మకముగాను తయారు చేయు సంస్థ.
వేంకటేశ్వర ఆయుర్వేదనిలయం.
H.O. చింతలూరు. ★ బ్రాంచి: ట్రంకురోడ్, నెల్లూరు.

కాకర్ల కామాక్షయ్యగారి పక్షవాతనివారణ దివ్యౌషధము
(1) మా 'భువనేశ్వరి' గుళికలు (రిజిస్టర్డు) పక్షవాతం, దవడవాతం, వణుకు, తిమ్మిర్లను త్వరలో గ్యారంటీగా కుదుర్చును. మా ఫోటో ట్రేడ్ మార్కుగల ఔషధములనే వాడుము. వ్యాధి వివరములు తెలుపుడు – యింతకు మించినది ప్రపంచములో లేదు.
ఒక వారమునకు ఔషధము రూ. 7/- లు. ప్యాకింగ్ పోస్టేజి వేరు.
(2) అమూల్యమైన ఓషధి ప్రయోగం, మధుమేహమును గ్యారంటీగ పూర్తిగా నివారించి, తిరిగి రాకుండా చేయును. పూర్తికోర్సు 3 మాసములు. 1 మాసమునకు ఔషధ ప్రయోగం రూ. 20/- లు. అడ్వాన్సుగా రూ. 5/- లు పంపవలెను.
'ఆయుర్వేదశేఖర' - 'వైద్యవిశారద' 'కవిరాజ్' కాకర్ల వెంకటప్పయ్య
పక్షవాతనివారణ (రిజిస్టర్డు) ఆయుర్వేద ప్రాక్టీసనర్ - 222, ట్రంకురోడ్ - నెల్లూరు.

రైతుల ఆందోళన

మోపాడుప్రాజెక్టు దుస్థితి

ఈసంవత్సరంగూడా జొన్నేగతి?

—0—

పాలేటినుండి కాలువదీసి దుస్థితిని బాపాలె!

ఈ సంవత్సరము ఈ జిల్లా తాలూకాలలో పంటల పరిస్థితి చాల గడ్డుగావున్నది. ఇప్పటికి సరియైన వర్షాలు లేవు. చిన్న పెద్ద చెరువులలో నీళ్లులేవు. వరినారుపోసుకొని నాటుటకు నీళ్లులేక, వర్షాలకోరకు రైతులు ఎదురు చూచుచున్నారు. వేసియున్న మెట్టపైర్లు, కంది, ఆరిక, ఆముదాలు ఎండిపోవుచున్నవి. బావులు (కపిలె) ఆధారంతో వేసికున్న సజ్జపైర్లు కొన్నిచోట్ల బావులలోనీరులేక, ఎండిపోవునాయని రైతులు భీతిచెందుచున్నారు.

కనిగిరి, ఉదయగిరి తాలూకాలలో, కొంత కావలి తాలూకాలోను దాదాపు 10, 16 గ్రామాలకు షుమారు 12, 16 వేల యకరాలకు సరిపోను సదుపాయమైన మోపాడు ప్రాజెక్టు పరిస్థితి చాల విచారంగా యున్నది.

—కొరవ 10వ పేజీలో



- కేరళలో కమ్యూనిస్టేతరుల వితండవైఖరి
- చైనా గొడవమీద రాజాజీ సలహా మంచిది
- వీరికి యీ 'బుద్ధి' జెప్పే పెద్దలు కావాలె!
- రుమేనియాలో నూత్న వ్యవసాయ శాసనం

ఆహారసమస్యను క్షుణ్ణంగా పరిశీలించిన మంత్రి శ్రీ యస్. కె. పాటిల్ పరిష్కరించలేకపోయేరీతి స్వతంత్రపార్టీ ఘటానపలఁదించి యున్నదిగాని కాంగ్రెస్‌పార్టీ పదలంచించి లేదు. రాజాజీకిదొక ఘనవిజయం!

ఇంతలో ఖంగారంలో ఆహార సమస్యను పరిష్కరించడానికి నూత్నమార్గం కనిపెట్టి ఖడింది. భూమికి భారం తీసిపోతే, ఆహార సమస్య అంతవరకు దానంతటదే పరిష్కారమైపట్లుగదా!

ఖంగారంతో ఏదొచ్చినా కేలంచెర్రి. ప్రజలను ఆదుకులో వుంచలేనివారు ప్రతీ వ్యవహారమూ తిలపెట్టరాదు. ఎవరికీ ఎక్కడ, ఎందుకు కోపంవచ్చినాపరే జాతీయ ధనానికి విపరీతనష్టం కలగుతున్నది. దీని వెట్లా ఆరికట్టేది? పెద్దలు ఆలోచించండి.

• • •

కేరళలో కమ్యూనిస్టేతరులు మరీ చితం దరంగా పోతున్నారు. కమ్యూనిస్టులంటే ఒక విధమైన ఏవగింపు జనంలో సాధారణంగా వున్నదిగనుక దానిని తెలివిగా వినియోగించు కుని రాజకీయం నడపవలెగాని, వాండ్లపైన

మీకూ, నాకేళ్లపు జీపించాలనివుందా?

—o—

అయితే, శ్రీ విశ్వేశ్వరయ్య సలహాలను వినండి!

'భారతరత్న' డాక్టరు మోక్షగుండం విశ్వేశ్వరయ్యగారి విషయంలో 'శతమానం భవతి' అనే దీవన పాస్టు మైంది. శ్రీ విశ్వేశ్వరయ్య మొన్న 15 తేది 99వ జన్మదినోత్సవాన్ని వైభవంగా జరుపుకున్నారు. మైసూరు ముఖ్యమంత్రి శ్రీ జెట్టి నెప్పినట్లు, విశ్వేశ్వరయ్యగారి ఆదర్శజీవితం మైసూరుకే గాదు, యావద్భారత దేశానికి విలువైనది. గాథ కాగలదు. విశ్వేశ్వరయ్య దీర్ఘకాలం జీవించడంగాదు, తన జీవితంలోని ప్రతీ క్షణాన్ని ప్రజా సేవకి వినియోగించిన మహర్షివారు.

తన దీర్ఘకాల జీవితంలోని రహస్యాన్ని శ్రీ విశ్వేశ్వరయ్యగారు విప్పిచెప్పారు. అదన్న మైట, పుష్కలమైన విధంగా జీవితాన్ని నూరేళ్లు పాడిపంటలతో వాలసుకుంటే, వారి యిచ్చిన సలహాలను పాటించండి!

—కొరవ 12వ పేజీలో

ప్రశాంతమైన వాతావరణం కావలెనుగదా! అందులోపం అన్నిపార్టీలనీ దౌర్జన్య కార్యాలకం తుందని ఒక ప్రకటన చేయవలసిందని గవర్నర్ కోరితే కమ్యూనిస్టులు దౌర్జన్యకరులుగనక వారితోకలిసి ప్రకటన చేసేదిలేదని కమ్యూనిస్టేతరుల పార్టీ వాక్కు పక్కాగించి, వెంటనే ప్రజలయెదుట తానందుకట్లాచేసినో వివరించారు. కమ్యూనిస్టులతో కలిసీగాపోతే ప్రత్యేకంగా దౌర్జన్యంవద్దని చెప్పురాదా?

ఎన్నికలలో కమ్యూనిస్టులు దౌర్జన్యం చేస్తారు, వారిని మేం చితకబాదుస్తాము, అంతేగాని వారితోకలిసి శాంతిప్రకటన చేసేది లేదనా కమ్యూనిస్టేతరుల వాదం? మరి ప్రతిపక్షమెందుకు?

దేశంలో ఏంజరిగినా శాంతంగావుంటూ పనిచేసి అడ్డం తిరిగితే వారిని ఆదుపులో వుంచడానికి పిస్తూళ్ళకి పనిచెప్తుంది గాని జనాకర్షణ ఆటూ — ఇటూ దౌర్జన్యానికి తిలపడివుండే ఏ ప్రభుత్వమూ సాగదు.

ఈ లెక్కన కేరళలో ప్రజాహితకరపనం ధ్వంసమయ్యేవరకు కేంద్రీయుల సాయకులకు నిద్రపట్టేటట్టులేదు!

• • •

సైకా గొడవమీద రాజాజీయిచ్చిన సలహా మంచిది. మన తటస్థవిధానాన్ని కాపాడుకోవలెగాని గతంలోనుంచి యిటు దుముకరాదు. దేశముఖ్ అన్నట్లు ఇరుగుపొరుగుతో కయ్యాలుకొన్నివుంటున్నా

సూళూరుపేటలో
'జమీన్‌రైతు' యేజంటు

సూళూరుపేటలో 'జమీన్‌రైతు' పత్రికకు మా యేజంటయిన శ్రీ వారి వద్ద అభించగలవు.

యం. కృష్ణయ్యాన్యూస్ ఏజంటు
రెడ్డిగార్ మిలిటరీహోటల్
సూళూరుపేట.

ENGINES FOR SALE
ఇంజనుల అమ్మకం

మూగనివద్ద ఉంచేయుంచున్న శ్రీ క్రింది ఇంజనులు అమ్మబడును.

Lister (లిస్టర్) 40 H.P.
Petter (పెట్టర్) 18 H.P.
Petter (పెట్టర్) 10 H.P.

వివరములకు:
డా॥ బి. కృష్ణస్వామి,
పెద్దాసుపత్రి, నూరూరు.

ఒక రాజకీయవాది భవిష్యద్దర్శనం

రాజుగారి కాంగ్రెసు ప్రవేశం వేటిపాలక పర్యవసికిప్రమాదమా?

శ్రీ సంజీవరెడ్డి కాయకల్పానికి ప్రతిగా కాంగ్రెసులో కొత్తనాయకత్వం సృష్టించడానికి తాలూకాల పర్యటనలు జరుగుతున్నాయి. మాటమాట్లాడితే కమ్యూనిస్టులు చెయ్యెత్తి చూపించే ఆమెరికా యింపీరియలిస్టు కట్రలాగానే యీ కాంగ్రెసుకుట్రలో నూడ పరాయి ప్రమేయంవుందనినూడ అనిపిస్తుంది. పరాయి పరిమేయుమంటే పరాయి దేశాల ప్రమేయం గాకపోవచ్చు — కాదు నూడాను. కాని పరాయిపార్టీల చెయ్యి కొంతెగా కనిపిస్తుంది. కనీసం పరాయిపార్టీల ప్రభావమైనా కనిపిస్తుంది కొంతిగా.

ఇది ఆరోగ్యకరమైన పరిణామాలకే దారి తీస్తుందో, లేక వున్న రోగాన్ని వుధృతిచేసి చేస్తుందో చూడవలసివుంది.

కులతత్వం నశించాలని అన్నికులాలవారు అంటారు. కేరళవిమోచనంనుంచి అందరూ ఉత్పత్తిపాలు ఉగ్రవాదంచేసినట్లు దండేస్తూంటారు. అన్నీ మాటలేగా — పెద్దగా మాట్లాడే మాటలన్నీ గాలిలో లీనమైపోయే కథా అనుకుంటారు! కాని గాలిలో అవి ఘటాఘటాలై, గాలిమేడల పోట్లాటగా మారుతుందని తెలియదుకాబోలు. ఓడలు బండ్లు, బండ్లు ఓడలవుతాయన్నట్లు యేళ్ళు యెంటివుందిదో యెవరు చెప్పగలరు?

ఇదంతా ఎందుకు చెప్పవలసొచ్చిందంటే. కాంగ్రెసులో ఒక కొత్తవర్గం కులతత్వవాదం, ఒక తాత్వికవాదంగా తయారుకానున్న సూచనలు దుర్నిరీక్ష్యంగా కనిపిస్తున్నాయి. ఆ వర్గం ఆవుపదకాయి! అధికారబలమర్మం దర్పమన్నింటికీ మాత్రం ఆది గోచరించదు; గోచరించకపోవచ్చునూడా 1885లో పాతికమందితో యేర్పడిన భారతజాతీయకాంగ్రెసు మొక్కవృక్షమై, వూడలేకి, తమకి అధికారాన్నే వూడబొడుతుందని అప్పటి బ్రిటిష్ పాలకులకి కనిపించిందా? అట్టే కొద్దిమంది కుర్రకారు బుర్రలలో పుట్టి బుద్ధి కుశ్చి, మూడుపూలా ఆరుకాయలుగా దశతోస్తుందా? తోచినా పరిణామాల పరిధిగ్రహణాన్ని ప్రతిఘటించే వారెవరు? ఈ వుపోద్ఘాతమంతా ఎందుకంటే శ్రీ పి. వి. జి రాజు కాంగ్రెసులో చేరే పరిణామం వున్నది. కావాలని 'పరిణామం' పదప్రయోగం చేస్తున్నా. ఎవరికి పరిణామం అంటే కాంగ్రెసుకు కాకపోవచ్చుగాని, కాంగ్రెసు పాలకవర్గానికి మాత్రం అది ప్రమాదమే! కాని దాన్నెవరు యెలా నివారించగలరు?

కాంగ్రెసులో కమ్మవారి ప్రాబల్యం తగ్గింది. అంతకుముందే బ్రాహ్మణ్య పెత్తనం పోనే పోయింది. అరు సంవత్సరాలుగా ఆంధ్రా కాంగ్రెసులో 'రెడ్డి' రాజ్యం అవిచ్ఛిన్నంగా సాగిపోతునే వున్నది. తెలంగాణా కలయికతో తమ స్థానాన్ని పటిష్టం చేసుకోగలమని పాలకులు పులకరించిపోయారు, గోదావరి ఉప్పొంగినట్లు ఉప్పొంగుతున్నారు. కాని అది పాలపొంగు మాత్రమే కాబోతుందని వారికి తెలియకపోవచ్చు.

వీరి యీ అధికారాన్ని తలకిందులు

—కొరవ 12వ పేజీలో

Tender Notice

* * *

Sealed tenders are invited from recognised Contractors to reach the undersigned on or before 3 p m. on 25th day of September, 1959, for the transport of seeds, manures and other commodities in Nellore Dist., for the period from 1-10-59 to 30-9-60.

(2) Tender forms and conditions can be had from the Agricultural Demonstrator - Nellore, on any working day between 8 a. m to 12 noon and 2 p. m. to 5 p. m. on presentation of a chalan for Rs. 2/- remitted under XXIX Agriculture. Agricultural receipts-Miscellaneous and a chalan for Rs. 0-04 n. p. remitted under XII A General Tax - Sales Tax.

(3) For further particulars enquire at the Office of the District Agricultural Officer, Nellore, or any Agricultural Demonstrator in the District.

Nellore 6-9-59 —K. V. REDDI NAIDU, Dist. Agrl. Officer - Nellore.

శ్రీ తల్పగిరి రంగనాథస్వామి దేవస్థానము

రంగనాయకులపేట — నెల్లూరు.

టెండరు నోటీసు

నెల్లూరులో కే. వి. సి. యున్న శ్రీ తల్పగిరి రంగనాథస్వామివారి దేవస్థానము లో "ధ్వజస్తంభ మండపము" నిర్మించి యిచ్చుటకు ఆసక్తిపరులను కంట్రాక్టర్లనుండి కొటేషన్లు ఆహ్వానించుచున్నాము. కొటేషన్లు కొటేషన్ ఫారములలో 25.9.59 తేదీ సాయంత్రం 5 గం॥లలోపల సీలుచేసి పంపిన పదరు దేవస్థాన ఆఫీసులో ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారి దగ్గర దాఖలుచేయవలయును.

పనిపేరు	ఎస్టిమేటుచేసిన విలువ
ధ్వజస్తంభ మండపము	రు. 10,000/-

పూర్తి వివరములు దేవస్థాన ఆఫీసులో తెలుసుకోవచ్చును.

నెల్లూరు 12.9.59 } ని. చంద్రమోహన్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు

జమీన్‌రైతు

శ్రీ వికారి, భాద్రపద బహుళ విదియ
18-9-1959 - శుక్రవారం

చంద్రుని చేరిన రష్యన్ రాకెట్

చంద్రమండలయాత్ర సాధన యీనాటికి నిజమైంది. కల యదార్థరూపాన్ని పొందింది. మానవ చరిత్రలో భూలోకంనుండి మరొక గ్రహానికి అంతరిక్ష ప్రయాణం సాధ్యమైంది. రష్యా రాకెట్ చంద్రమండలాన్ని చేరుకున్నది. ఆ రాకెట్‌లోని సోవియట్ ప్రభుత్వ చిహ్నపు లోహపు పాత్ర చంద్రమండలం ఉపరితలంలో జేరి, చంద్రునితోపాటు, భూపరిభ్రమణం జేస్తున్నది.

ఖగోళ శాస్త్రంలో అమెరికా కొన్ని విజయాలు సాధించినా, ప్రస్తుత సోవియట్ శాస్త్రజ్ఞుల చంద్రమండల యాత్రసాధన, ప్రపంచ విజ్ఞానశాస్త్రాలలో కనీవినీ ఎరుగని అపూర్వవిజయం. యింతకుముందు కూడా స్పుత్నిక్‌ను భూమికి ఉపగ్రహంగా అంతరిక్షములోకి పంపియూ; ఆటుతర్వాత లూనిక్ రాకెట్‌ను అంతరిక్షములోకి పంపగా, చంద్రమండలాన్ని దాటిపోయి, సూర్యుని ఉపగ్రహంగా నిలిపియూ; జంతువులను అంతరిక్షములోకి పంపి సజీవంగా భూమికి రప్పించి, అంతర్గ్రహ ప్రయాణంలో జీవజంతువుల స్థితిగతులను కనుగొనడంలో సోవియట్ శాస్త్రజ్ఞులు కృతకృత్యులయ్యారు. నేడు ఆ శ్యాంతరాళ విజయయాత్రలకు శ్రీకారం చుట్టారు. సోవియట్ శాస్త్రజ్ఞుల అపూర్వ విజయానికి లోకమంతా నివాళు లర్పిస్తున్నది.

శనివారంనాడు రష్యా ప్రయోగించిన 3324 పౌనుల రాకెట్ సెకండుకు రెండుమైళ్ల వంతున అంతరిక్షంలో ప్రయాణం చేస్తూ, భూగోళ ప్రసారం, అయస్కాంత మండలం, ఉల్కలు, అంతర్గ్రహ వాయువుల గురించిన సమాచారాన్ని; తాను ఎంతదూరం, ఏ కోణంలో, ఏ దిశగా, ఎంత వేగంతో ప్రయాణం చేస్తున్న వివరాలను; తన లో అమర్చిన 860 పౌనుల బరువుగల గోళాకారపు లోహపాత్రలోని యంత్రాల, సంకేతధ్వనులద్వారా తెలియజేస్తూ, సోమవారం తెల్లవారుజామున 2 గంటల 32 నిముషాలకు, చంద్రమండలం ఉపరితలంలో దిగింది.

దీనితో కొద్దిసంవత్సరాలలో మానవుడు సజీవంగా చంద్రలోకం వెళ్ళి భూమికి తిరిగి రాగలడనే గట్టినమ్మకం ఏర్పడిపోయింది. ఆహా ఏమి మానవప్రజ్ఞావిశేషం!

విశ్వాంతరాళ విజయం సోవియట్ శాస్త్రజ్ఞులదే అయినా, అది మానవుని ప్రజ్ఞావిశేషంగానే, మొత్తం ప్రపంచ ప్రజలందరి విజయంగానే భావించాలి. ఇంకా ప్రపంచ శాస్త్రజ్ఞులందరూ కలిసి ప్రకృతి రహస్యాలను ఛేదించి, మానవవిజ్ఞానాన్ని ఎంతో వికసింపజేయవలసివుంది; లోకకళ్యాణం సాధించవలసివుంది.

కాని యీ శాస్త్రవిజయాన్ని, రాజకీయాలకు జోడించి, రష్యా ప్రపంచ యుద్ధసాధనంగా వినియోగిస్తేమాత్రం, యీ శాస్త్ర విజ్ఞాన కృషిఅంతా లోకకంటకమౌతుంది.

మునిసిపల్ ఎన్నికలు

నెల్లూరులో పోటీలేకుండా ముగ్గురు అభ్యర్థుల ఎన్నిక

తమకు 29 స్థానాలొస్తాయని శ్రీ సుబ్బారెడ్డి ఆశాభావం

నెల్లూరు మున్సిపల్ కౌన్సిలుకు పోటీ చేస్తున్న అభ్యర్థులలో 13 మంది యీనెల 15 లోగా పోటీనుండి విరమించుకున్నారు. వీరిలో శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి పక్షమునకు సంబంధించినవారు 10 మంది, ప్రతిపక్షానికి సంబంధించిన వారు 3 రు వున్నారు.

ఉపసంహరించుకున్న అభ్యర్థులు

ఉపసంహరించుకున్న అభ్యర్థులు:—

2.వ వార్డులో శ్రీ కొలపల్లి సుబ్రహ్మణ్యం; 8.వ వార్డులో శ్రీ పులి రాఘవులు; 9.వ వార్డులో శ్రీ సెలటూరు రంగస్వామి; 10.వ వార్డులో నలుగురు అభ్యర్థులు—శ్రీయుతులు కోట గోవిందరావు, సైదా శ్రీరాములు, ఇట్టా సుబ్బరత్నం, దాసరి సుబ్రహ్మణ్యంగారలు; 14.వ వార్డులో శ్రీ సెలూరు ఆదిశేషయ్య; 15.వ వార్డులో శ్రీ పి. వి. సుబ్బారెడ్డి; 19.వ వార్డులో శ్రీ పుట్టా బలరామరెడ్డి; 24.వ వార్డులో సయ్యద్ అబ్దుల్ వాక్; 25.వ వార్డులో పసుపులేటి వెంకటరమణయ్య; 26.వ వార్డులో అబ్దుల్ రహీమాన్ గారలు.

పోటీలేకుండా 3 స్థానాలు

8.వ వార్డులో శ్రీ మహమ్మద్ హైదర్, 15వ వార్డులో శ్రీ పుట్టా బలరామరెడ్డి, 24వ వార్డులో కతీబ్ హుస్సేన్ ఫరూకీ గారలు ముగ్గురూ పోటీలేకుండా ఎన్నికొబడ్డారు. ఆ విధంగా ఎన్నికాధికారి ప్రకటనకూడ చేశారు.

పోటీలేకుండా ఎన్నికైన పైముగ్గురు కౌన్సిలర్లు శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి వర్గీయులు గావడం గమనార్హం.

12వ వార్డులో శ్రీ పేదూరు లక్ష్మణగుప్త గారుకూడ పోటీలేకుండా ఎన్నికొబడవలసింది. నామినేషన్ల పరిశీలన సందర్భంలో శ్రీ పేదూరు లక్ష్మణగుప్తతో పోటీచేస్తున్న శ్రీ ధారవరం బుజ్జయ్య ఉపసంహరించుటకు సంసిద్ధుడై వుండగా యీ విషయం కమ్యూనిస్టులకు తెలిసి; బుజ్జయ్యను హఠాత్తుగా తీసుకువెళ్ళి 15 తేది వరకు దాచిపెట్టారని, లేకపోతే బుజ్జయ్యగారు వుపసంహరించివుండేవారని తెలుస్తున్నది.

ఒక్క 25వార్డులో తప్ప, పోటీవున్న 24 వార్డులన్నింటిలో శ్రీ సుబ్బారెడ్డిపక్షమునకూ, కమ్యూనిస్టులకు ముఖాముఖి పోటీలేవున్నవి.

25వ వార్డుపోటీలోమాత్రం యింకా ఆరుమందివున్నారు. అందులో సుబ్బారెడ్డి గారివర్గీయులు ముగ్గురు పోటీచేస్తున్నారు. ఇందులో శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి గారి బలం ఎవరికుంటుందో, వారిదే గెలుపువుండవచ్చు.

ఎన్నికల కోలాహలం

నెల్లూరు మున్సిపల్ ఎన్నికల కోలాహలం యిప్పుడే ప్రారంభమౌతున్నది. దాదాపు అన్ని వార్డులలోను ఆయా అభ్యర్థులు ఓటర్లను స్వయంగా కలుసుకొని ఓట్లనుఅభ్యర్థించే కృషిలో నిమగ్నమైవున్నారు.

ప్రతి వార్డులోను అభ్యర్థుల పేర్లు, వారి ఎన్నికల గుర్తులతో, ప్రతి యింటి గోడ ఖరాబు అయిపోయింది. ఉదయం రోడ్లు పరిశుభ్రం విడిచిపెట్టబడడంలేదు.

ప్రచార పద్ధతులుకూడ యింకా పుద్ధృత స్థాయి నందుకోలేదు. ఎన్నికలగుర్తులు, అభ్యర్థుల పేర్లుగల స్లిప్పులు పంపకం, వీధులలో సైకిలు ఊరేగింపులు జరుగుతున్నవి. కమ్యూనిస్టులుమాత్రం వార్డులలో సభలు జరుపుతున్నారు.

ఏ. సి. సుబ్బారెడ్డి పక్షంమాత్రం సభలు, సమావేశాలు జరపడంలేదుగాని, ఓటర్లను స్వయంగా కలుసుకోవడంలోనే నిమగ్నులైవున్నారు. కమ్యూనిస్టు ప్రముఖులు పోటీచేస్తున్న వార్డులమీద శ్రీ సుబ్బారెడ్డిగారు కేంద్రీకరించియున్నారు.

విజయావకాశాలు

మున్సిపల్ ఎన్నికల అవకాశాలనుగురించి మా ప్రతినిధి శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డిగారిని ప్రశ్నించగా, ప్రస్తుతం పోటీజరుగుతున్న 25 వార్డులలోని తన అభ్యర్థులు 29 మంది తప్పక గెలువగలరనీ; గతసార్యం కమ్యూనిస్టులకు లభించిన మూడు స్థానాలుకూడ యీసారి వారికి దక్కవనీ, ధీమాతో చెప్పారు. 27 మంది అభ్యర్థులను కమ్యూనిస్టుపార్టీ నిలబెట్టిందే, వారిలో ఏ కారు మందైనా గెలిచే అవకాశమున్నదా అని మా విలేకరి ఒక జిల్లా కమ్యూనిస్టుపార్టీ నాయకుణ్ణిప్రశ్నిస్తే, తాము పోటీకి నిలబెట్టిన 27 మందీ గెలువలేరంటేది నిజమనీ, కాని అన్నివార్డులలో పోటీపెట్టకుంటే, శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డిగారు మెజారిటీ వార్డులలో పోటీలేకుండా ఎన్నికకేయిస్తారని, అప్పుడు అందరూవర్కింగ్ తమమీద కేంద్రీకరించదమేగాకుండా, కౌన్సిలులో ఇంతమందిని శ్రీ సుబ్బారెడ్డి మెజారిటీ సంపాదించుకోగా, యీ కొద్దిమంది కమ్యూనిస్టులను కౌన్సిలుకుపంపి ప్రయోజనమేమిటనే అభిప్రాయం ఓటర్లలో ఏర్పడుతుందనే భయంతో, గెలిచినా ఓడినా అన్ని వార్డులలో నామకార్థపు పోటీలు పెట్టవలసి వచ్చిందని చెప్పాడు. గెలిచే అవకాశాలు తమకులేవని కమ్యూనిస్టులే అంగీకరిస్తున్నప్పుడు ఆయా అభ్యర్థుల విజయావకాశాలు గురించి చర్చించడం అనవసరం.

—మా. వి.

గూడూరు

8 నుండి 15 తేది వరకు డిపాజిట్ పోగొట్టుకొని 14 మంది ఉపసంహరించుకున్న వారుపోగా, 16 స్థానాలలో 50 మంది మాత్రం పోటీచేస్తున్నారు.

2, 9 వార్డులలోని స్త్రీ, హరిజన్యుడు స్థానాలకు; 4.వ వార్డులోని హరిజన రిజర్వుడు స్థానానికి; 4, 6, 7, 9, 12 వార్డులలోని జనరల్ స్థానాలకు — మొత్తం 8 స్థానాలలో 16 మంది అభ్యర్థులమధ్య ముఖాముఖి పోటీలున్నవి.

2, 5, 10 వార్డులలోని 3 జనరల్ స్థానాలలో ముక్కోణపు పోటీలుగలవు. 1.వ వార్డులో 5 మంది, 3 లో 6 మంది, 8 లో 5 మంది, 11 లో 5 మంది, 13 లో 4 గురి మధ్య పోటీ బహుముఖంగా జరుగుతున్నది.

పోటీల తీవ్రత

10.వ వార్డులో ముక్కోణపు పోటీ వున్నప్పటికీ, శ్రీ సిద్దారెడ్డి వెంకటరామరెడ్డి, పోకల తెలుగో పాల నాయుడు గారల మధ్యనే పోటీ తీవ్రంగావుంది. 12వ వార్డులో శ్రీ పొన్నలూరి కోటారెడ్డిగారు, శ్రీ అంతోటి రమణయ్య (కమ్యూనిస్టు)మధ్య; 4వ వార్డులో సి. వి. సుబ్బయ్య, శ్రీ నాశాటి రమణారెడ్డి గారల, వారి పక్షాల హరిజన అభ్యర్థులమధ్య; 7వ వార్డులో శ్రీ కె. రమణారెడ్డి, శ్రీ జి. కె. రెడ్డిగారల మధ్య పోటీ తీవ్రంగావుంది. 4వ వార్డులో ఎవరు గెలిచేది ఊహించడం సాధ్యం గాకుండావుంది.

కమ్యూనిస్టేతర పక్షాలమధ్య సరిగా పొత్తు కుదరనందున, కొన్ని వార్డులలో ముక్కోణపు, బహుముఖ పోటీలేర్పడడం జరిగింది. అందువల్ల ఓట్లు చీలిపోయే ప్రమాదం వుంది. ఆయా పక్షనాయకులు యీ ప్రమాదాన్ని తప్పించడం కష్టసాధ్యం. ఇప్పటివరకు 12, 10, 9, 7, 4 వార్డులలో ఎన్నికల కోలాహలం బాగా ఏర్పడింది.

ఎలక్షన్ ప్రచారం

కొన్ని ముఖ్యవార్డులలో ఎలక్షన్ ఆఫీసులు పెట్టి, అభ్యర్థులు ప్రచారాలు సాగిస్తున్నారు. ఇప్పటివరకు ఎన్నికల ప్రచారం హద్దుమీరకుండా, ప్రశాంతంగానే జరుగుతుండడం సంతోషించదగ్గ విషయం. అభ్యర్థుల పేర్లు, వారి ఎన్నికల గుర్తులతో గోడలు సందులేకుండా పోయినవి. కట్టకారు లాగాలపందిరికూడ ఎక్కువైంది. ఆయాఅభ్యర్థులు యింటింటికివెళ్ళి ఓటర్లను అభ్యర్థించడం తప్ప గొప్పగా సభలూ సమావేశాలు ఇవ్వలు రావిర్లులేకపోవడం సుగుణమే!

శ్రీ పసుపులేటి సిద్దయ్యనాయుడుగారి బృందమంతా ప్రచారంలో యింకా దిగలేదు.

కొన్ని వార్డులలో పోటీచేస్తున్న కమ్యూనిస్టేతర అభ్యర్థుల ప్రచారపు తీరుజూస్తే, జయాపజయాలు తారుమారయి ఏ ఒక వర్గానికీ మెజారిటీ రాక, కనుకనే కమ్యూనిస్టులతో ఒకవర్గం వారు పొత్తు ఏర్పరచుకొని, ఛైర్మన్, వైస్ ఛైర్మన్ పదవులను పంచుకోవలసి వస్తుందేమోనని అభిప్రాయంకూడ కొందరిలో లేకపోలేదు.

ఓటర్ల లిస్టులో పేరులేని కౌన్సిలర్

గతంలో రెండు పర్యాయములు ఎన్నికలలో నిలిచి విజయంపొంది, ఆ రెండుసార్లుగా కౌన్సిలర్ గావుంటూ గడుపు ప్రకారం యీ నెలాఖరువరకు అధికారరీత్యా కౌన్సిల్‌లో సభ్యత్వం వహించే శ్రీ నూరిశెట్టి కృష్ణయ్యగారిపేరు ఓటర్లలిస్టులో లేకపోవడం ఆశ్చర్యకరమైన విషయం. ఈ కారణంవల్లనే శ్రీ కృష్ణయ్య యీసారి నామినేషన్ దాఖలు చేయలేదట.

—మా. గూ. వి.

గూడూరు డి॥ ము॥ కోర్టులో

I. A. 372/58 O. S. 41/57

తిరుమూరు రామిరెడ్డి —వాది (పిటీషనరు)

తెల్లూరు లక్ష్మయ్య (Died) వగైరా —ప్రతివాదులు (రెస్‌పాండెంట్లు)

శ్రీ తెల్లూరు రమణమ్మకు:—

చనిపోయిన తెల్లూరు లక్ష్మయ్యకు వైరెంబరు దావాలో నిన్ను వారసురాలుగాచేర్చ్చి దావాలో ప్రతివాదిగా చేర్చునని వాది పిటీషను పెట్టుకొన్నందున నీవు అక్షేపణలున్న యెడల 25—9—59 తేది వుదయం 10—30 గంటలకు పై కోర్టువారియెదుట తెల్పుకోవలెను.

—మామిడిపూడి దశరధరామయ్య
వాది వకీలు.

నెల్లూరు నలుచెరగుల్లో

విమర్శకుడు

మునిసిపల్ ఎన్నికలు: పౌరుల కర్తవ్యం

నెల్లూరు మునిసిపల్ ఎన్నికలు ఇక పది రోజులు మాత్రమే వున్నది. పోటీలో వున్న వారు ప్రచారంలో నిమగ్నులైనారు. పౌరులు తమ వైఖరి నిర్ణయించుకోవలసిన తరుణము వచ్చింది.

యెన్నికలలో ప్రధానంగా శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి వర్గము; కమ్యూనిస్టువర్గము పోటీ చేస్తున్నవి. ఓటర్లు అభ్యర్థులకు మాట యిచ్చేముందు, దీర్ఘంగా ఆలోచించి, పట్టణాభివృద్ధికి, ప్రజాసౌకర్యాలకు వుపకరించే వారెవరా అనేది గుర్తించి వ్యవహరించవలసి వుంటుంది. ఇక్కడ పార్టీల ప్రసక్తి లేదు కాబట్టి స్వేచ్ఛగా ఆలోచించుటకు అవకాశమున్నది.

నేడు పోటీలోవున్న రెండు వర్గాలలో సుబ్బారెడ్డిగారిది సుసంఘటితమైన వర్గము. రెండవది అతుకులబొంత అవకాశవాదవర్గము. మొదటివర్గంలో అందరూ ఒక్కరిమాటమీద నడచేవారు. రెండవవర్గంలో ఎవరిమాట వారిది, ఎవరిదారి వారిది. ప్రప్రథమంలో పౌరులు యీ తేడాను ముఖ్యంగా గమనించవలసివుంటుంది.

శ్రీ సుబ్బారెడ్డిగారు గత ఇరవైఏళ్ళనుండి ఛైర్మన్‌గా వుంటున్నారు. వారికి ఈ ఛైర్మన్ పదవి మండల రాజకీయాలలోనే గాకుండా, రాష్ట్ర రాజకీయాలలోకూడా ఒక విశిష్ట స్థానాన్ని చేకూర్చింది. సుబ్బారెడ్డిగారి నేటి వున్నత స్థితికి శాసన సభ్యత్వం వంటి యితర పదవులకంటే, ఛైర్మన్ పదవే కారణమంటే సత్యదూరంగాదు. అట్లనే సుబ్బారెడ్డిగారుకూడా తన రాజకీయ అంతస్తు పెరగడంతోపాటు, నెల్లూరు పట్టణ అంతస్తునుకూడా పెంచారు. పట్టణాన్ని అభివృద్ధిపరిచారు; పరిపాలా సౌకర్యాలను అధికం చేశారు; నెల్లూరుకు ఆంధ్రదేశంలో ఒక ప్రత్యేక స్థానాన్ని కల్గించారు. ఈ విధంగా సుబ్బారెడ్డిగారి వున్నత స్థితితో, పట్టణాభివృద్ధి విడదీయరాని విధంగా పెనవేసుకొని పోయింది.

ఈనాడు పరిస్థితి అదిగాదు. మునిసిపల్ ఛైర్మన్ పదవి లేకపోయినా, రాజకీయాలలో వారి నేటి వున్నతస్థితి చలితపడదు. కాని మునిసిపాలిటీ మాత్రం, ప్రస్తుత పరిస్థితిలో, సుబ్బారెడ్డిగారు లేకుంటే తనపూర్వౌన్నత్యాన్ని కోల్పోవడమే గాకుండా, తిరిగి నష్టానికి గురికావలసి వుంటుంది. ఆ విషయాన్నికూడా పౌరులు గుర్తించవలెను.

రోడ్లు, లైటింగు, కానీటీలు...ఇత్యాది అన్నివిషయాల్లో యీనాడు ఆంధ్రలో నెల్లూరు ప్రథమస్థానంలో చేరుకొనటకి వుంటుంది. ప్రభుత్వపరంగా ఎంత ఎక్కువ సహాయం పొందుటకు వీలుంటుందో అంత సహాయాన్ని సంపాదించి పౌరసౌకర్యాలను పెంపొందిస్తున్నారు శ్రీ సుబ్బారెడ్డిగారు. సుబ్బారెడ్డిగారి కృషి, పలుకుబడి లేకుండా మంచినీళ్ల విస్తృత పథకం, భూగర్భ మురుగునీటి పథకాలు ప్రారంభించడం సాధ్యమయ్యేదిగాదు. ప్రారంభమైన యీ పథకాలు అమలు జరుగుటకు, పూర్తి అగుటకు ఆయన అవిరామకృషి అవసరం. ఈ మహాభారాన్ని సుబ్బారెడ్డి గారు తప్ప మరొకరు మోయలేరంటే అతిశయోక్తి గాదు. నెల్లూరు మునిసిపాలిటీకి సుబ్బారెడ్డిగారితో గత 25 ఏండ్లలో లేని అవసరం యీనాడు కలిగింది. అందువల్ల వారిని నిలుపుకొని, వారి వర్గాన్ని గెల్పించుకొని, వారిచేత పనిచేయించుకోవడం పౌరుల కర్తవ్యం.

సుబ్బారెడ్డిగారి వర్గంలో కొందరు యీ దశా నిరమించుకొని వుండవచ్చు. ఆ పని సుబ్బారెడ్డిగారితో నిమిత్తంలేకుండా వారు గాకే చేసివుంటే ఎంతో వుదాత్తంగా వుండేది. కాని అది జరగలేదు. జరగకపోయినా వచ్చేనష్టం లేదు. సుబ్బారెడ్డిగారి వర్గాన్ని వర్గంగాకంటే, సుబ్బారెడ్డి అనే ఒక వ్యక్తిగా భావించడం సముచితంగావుంటుంది. సమైక్యతనండి, క్రమశిక్షణనండి, అభిమానమనండి, భక్తిఅనండి, భయమనండి— ఏ కారణంవల్లనైతేనేమి - వారి వర్గం ఏక వ్యక్తిగానే బయట ప్రపంచానికి కనబడుతుంది. సుబ్బారెడ్డిగారి మునిసిపల్ నాయకత్వంలోని విశిష్టత, విజయము అందులోనే వున్నవి. కావున వారివర్గంలో వ్యక్తులు ఎవరాఅనేది చూడవలసిన అవసరంవుండదు. సుబ్బారెడ్డిగారికి ఓటు యిస్తున్నామనే భావంతో, పట్టణాభివృద్ధికి, పౌరసౌకర్యాలకు ఓటు యిస్తున్నామనే భావంతో, ఓటర్లు వ్యవహరించవలసివుంటుంది.

ఇక సుబ్బారెడ్డి వ్యతిరేకుల విషయం:— వీరు ఒక పార్టీవారు కాదని, ఒక వర్గంవారు కాదని, ఒక ఆలోచన వారు కాదని, ఒక మాటమీద, ఒక వ్యక్తి నాయకత్వంక్రింద వుండేవారు కాదని తెలుసుకోవలెను. ఇప్పటి వరకు వీరు మనకు, మన పట్టణానికి చేసిన వుపకారం పౌరజీవితాన్ని ఒకటికి పలుసార్లు స్తంభింపజేయడం; కల్లోలం కల్గించి రాజకీయ వ్యాపారం చేసుకోవడంతప్ప ఏమీ లేదు. ఇలాంటివారు అధికారానికి వచ్చిన మునిసిపాలిటీలగతి ఏవిధంగా వుండేది విజయవాడ వగైరాల విషయంలో మనకు కావలసినంత అనుభవం వున్నది. అందువల్ల పొరపాటుపడి వీరికి ఓటు యిచ్చి పట్టణాభివృద్ధిని కుంటు బరచకుందురుగాక యని కోరుతున్నాము.

స్థానికసంస్థల ఎన్నికలలో పరిశీలించే వుద్దేశ్యం, ప్రచారంచేసే వుద్దేశ్యంమాకులేదు. సుబ్బారెడ్డిగారిని కాంగ్రెస్‌వాదిగా మేము సమర్థించడంలేదు. కేవలం పట్టణ శ్రేయస్సు దృష్ట్యా, ప్రజా సౌకర్యాలదృష్ట్యా వారి అధికత్వం మునిసిపాలిటీకి అవసరమనే అభిప్రాయంతోనే మా అభిప్రాయాలను పౌరుల ముందు వుంచుతున్నాము.

విద్యావంతులు, విజ్ఞానవంతులు, బాధ్యతగల నెల్లూరు పౌరులు యీ విషయాలన్నిటిని పరిశీలించి, చర్చించి, విమర్శించి, సరైన నిర్ణయానికి రాగలరని ఆశిస్తాము.

స్వర్గీయ గోగినేని మల్లికార్జున ప్రసాదరావు

'వాహిని' సంపాదకులు శ్రీ గోగినేని ఉమామహేశ్వరరావు గారి తండ్రి శ్రీ మల్లికార్జునప్రసాదరావు, గత 28 తేది అకస్మాత్తుగా మరణించిరి. చనిపోవునప్పటికి వారి వయస్సు 80 సంవత్సరములు.

తండ్రిని కోల్పోయిన శ్రీ ఉమామహేశ్వరరావుగారికి, వారి కుటుంబానికి మా గాఢ సానుభూతిని తెలియజేస్తున్నాము.

శ్రీ గోపాలరెడ్డిగారి కార్యక్రమం

కేంద్ర రివిన్యూ సౌరవ్యయ శాఖామాత్యులు డాక్టరు శ్రీ బెజవాడ గోపాలరెడ్డి గారు యీనెల 25 తేది ఢిల్లీలో బయలుదేరి బొంబాయి, కొచ్చిన్, తిరువనంతపురం, కన్యాకుమారి, మద్రాసులమీదుగా అక్టోబరు 1 తేది రాత్రి మెయిల్లో నెల్లూరు చేరెదరు. 2, 3 తేదులు నెల్లూరులో వుండి, 3 తేది రాత్రి మెయిల్లో కాకినాడ పోయెదరు.

—

పంచాయతీ ఎన్నిక అవినీతి చరిత్రలో సువర్ణాక్షర లిఖితం

అలిమిలి పంచాయతీ ఎన్నిక

అలిమిలి వెంకటగిరి తాలూకాలో ఒక చిన్నగ్రామమే అయినా, ఆ పంచాయతీ ఎన్నిక మాత్రం చరిత్ర ప్రసిద్ధమైనదిగా పరిణమించింది. ఓటర్లను లోబరచుకొనుటలో వ్యక్తి చేయగలిగిన కృషి; అనుసరించగలిగిన అవినీతి చర్యల పరాకాష్ఠదశకు యిది చక్కని తార్కాణంగా వుండగలదు.

ఈ పంచాయితీ ఎన్నిక జరిగింది మొన్న 10 తేదీననే అయినా, యీ పరియత్నం మాత్రం కొన్ని మాసాలుగా వుంటున్నది. కవి మల్లెమాల సుందరరామిరెడ్డి; పెమ్మల్లపూడి బాలకృష్ణారెడ్డి — యీ ఎన్నికలోని రెండు శత్రుకూటాల నాయకులు. మొదటివారు వెంకటగిరి శాసనసభ్యుడు శ్రీ వెంకటస్వామి రెడ్డి, అంటే జిల్లాస్థాయిలో చెప్పాలంటే ఏ. సి. సుబ్బారెడ్డిగారి వర్గానికి చెందినవాడు. అందువల్ల సహజంగా రెండవవారు సుబ్బారెడ్డిగారి వ్యతిరేక వర్గాన్ని ఆశ్రయించక తప్పదు. అంటే బాలకృష్ణారెడ్డిగారికి కౌన్సిల్ సభ్యుడు పెళ్లేటి వెంకటకృష్ణారెడ్డి వగైరాల అండ వుండివుండవచ్చునాట.

ఓటర్లను ఎంతవరకు, ఎప్పటివరకు చేర్చవీలుంటుందో అంతవరకు చేర్చడం జరిగింది. ఓటర్ల సంఖ్య, గ్రామజనాభా రెండూ సమంగా వుంటాయని ఒకరు చేసిన వ్యాఖ్యానం అతిశయంగావున్నా, గ్రామ జనసంఖ్యతో పోల్చినపుడు ఓటర్ల సంఖ్య ఎక్కువగానే కనబడవచ్చు. ఓటర్లను చేర్చుకోవడమే కష్టమైతే, చేర్చుకున్న ఓటర్లను ఎన్నికకు వుపయోగించుకోవడం ఒక వర్గానికి పూర్తిగా సాధ్యపడకపోగా, వున్న ఓటర్లను భద్రపరచుకోవడం యిద్దరికీ వ్యయప్రయాసలతో కూడినపని అయిందట!

ఈ అలిమిలిఎన్నిక ముఖ్యంగా గూడూరు డివిజనులో అత్యంతసంచలనాన్ని కల్గించిందంటే అతిశయోక్తికాదు. ఎన్నిక చూడడానికి దాదాపు పదివేలమంది జనం (ఒక కోటంరేడు అకాశ రామన్న అంచనాప్రకారం) వచ్చారంటేనే, ఆ ఎన్నికపట్ల చుట్టుప్రక్కల ప్రజలుచూపిన ఆసక్తి ఎంతైంది తెలుస్తుంది. ప్రజలేగాదు, ఎన్నికలోని రెండు వర్గాలకుచెందిన నాయకులుకూడా అచ్చట పరివేష్టితులయ్యారు. ఆనం సంజీవరెడ్డి, వెంకటస్వామి రెడ్డి, అల్లం కృష్ణయ్య —; పెళ్లేటి వెంకటకృష్ణారెడ్డి, జి. సి. కొండయ్య, కె. యల్. నారాయణరావు గారలు హాజరైనారు. హాజరు కావడమేగాదు. వెంకటకృష్ణారెడ్డి గారుతప్ప, తక్కినవారందరూ తమకుచెందినవర్గాలకు ఏజంట్లుకూడానట!

గ్రామంలోని రెండు వార్డులలో ఒక దానిలో పోటీ లేదు. ఒకటవవార్డులో మాత్రమే పోటీ 569 ఓట్లకుగా సుమారు 43 ఓట్లు ఎన్నికోద్యోగిచే నిరాకరింపబడగా, 526 ఓట్లు పోలైనవి. టెన్షన్ అంత ఎక్కువగా వుండినా, ఒక్క చిన్న దుస్సంఘటనకూడా జరగలేదు. వచ్చిన 30 మంది రిజర్వు పోలీస్‌లకు పనికలుగలేదు. ఎలక్షన్ ప్రశాంతంగా సాగిపోయింది. దీనికి ఎన్నికోద్యోగి శ్రీ జి. కృష్ణమూర్తిగారి నిష్పాక్షిక నిర్వహణ కారణంగా వుంటుంది. 16 ఓట్ల తేడాతో మల్లెమాల సుందరరామరెడ్డి గెలిచాడు.

ఈ ఎన్నికలో అనుసరింపబడిన ఎత్తుగడలు వింటుంటే ఒకవైపు కుతూహలమూ; మరొకవైపు భ్రష్టు పట్టింపబడుతున్న ప్రజాస్వామ్య దుర్గతికి విచారము కలుగుతున్నది. వ్యాప్తిలో వున్న వదంతులివి:—

ఇరువర్గాలకు దాదాపు 80 వేల రూపాయలు ఖర్చయివుంటుంది.

ఎన్నికలకు చాలరోజులముందునుండి ఏ వర్గంవారి ఓటర్లకు ఆవర్గం ఇవులో మావుప్పుట భోజనాదికాలే గాకుండా, కాలక్షేపాలు తీర్చుకొనుటకుగూడా లోపలే తగిన వసతులు కల్పించబడినవి. కొందరు ఓటర్లు ఎన్నికనాటి వరకు మదనపల్లి, చిత్తూరు, కాళహస్తి, తిరుపతి వగైరా చోట్లకు ప్రవాసం పంపబడ్డారు.

ఒకరోజు తమ భార్యలు అదృశ్యం గావడం 13మంది భర్తలకు ఆందోళన కల్గించింది. వారికోరకు ఎక్కడెక్కడో అన్వేషించి విఫలులైనారు. ఎన్నిక సమయంలో ఆ పదమూడుమంది తమ వ్యతిరేకుల ముఠాలో వుండడం, ఆ భర్తలకు ఆశ్చర్యాన్ని ఆగ్రహాన్ని కల్గించింది. ఏమైనా, వారిని తమ ప్రక్కకు రప్పించుకోలేకపోయారు ఆభర్తలు!

ఒక వర్గంవారు ఒకామెకు ఒక సైకిల్ బహూకరించారు. ఆమె ఆసైకిల్ తీసుకొని, యిచ్చినవారి సమక్షంలోనే, వారికి వ్యతిరేకంగా ఓటువేసింది.

ఒక వర్గంవారు ఒక ఓటరుకు పది నిమ్మచెట్లు దానం చేశారు.

భర్తో, లేక ఒక అప్తబంధువో సరిగా తెలియదు గాని, చనిపోయిన మనిషికి ఒక యిల్లాలు ఓటువేయవలసి వచ్చిందట.

ఇవన్నీ వదంతులు. ఇందులో సత్యాసత్యాలను మేం నిర్ణయించలేము. ఆ విధంగా నిర్ణయించడంకూడా మన పనిగాదు. పవిత్రమైన, మహోన్నతమైన ఆశయాలతో ఏర్పరచబడే పంచాయతీలు ప్రారంభంలోనే ఎట్లా కలుషితం గావించబడుతున్నవో ప్రజల ముందు పెట్టడమే మా వుద్దేశ్యం.

ఈ ఎన్నికకు సంబంధించికూడా ఒక వర్గంవారి ఓటర్లలిస్టు సకాలంలో చేరడం, ఒకరికి అందకపోవడం జరిగిందట.

ఈ విధంగా యీ అలిమిలి ఎన్నిక నానా భండాలంగా జరిగి, పంచాయతీ అవినీతి చరిత్రలో సువర్ణాక్షర లిఖితమైనది. ఈ ఎన్నిక సంగతిని నిష్పాక్షికమైన, సమగ్రమైన విచారణ జరగడం, యీ అవినీతి కార్యాలకు అవకాశంలేకుండా చట్టాన్ని సవరించడం అవసరంగా వుంటుంది. లేకపోతే గ్రామపాలన ప్రజావినాశకరంగా పరిణమించగలదు.

—సి. వి.

టర్నర్ కావాలి

* * *

మా కర్మాగారంలో పనిచేయుటకు టర్నర్ ఉద్యోగి కావాలి.

ప్రకాశం ఇంజనీరింగ్ వర్క్సు,

మద్రాసు బస్టాండు ప్రక్క, నెల్లూరు.



కావలెను: ఆకర్షణీయమైన నమూనాలలో ఆర్టు క్యాలెండర్లకు ఆర్డర్లు బుక్ చేయ మంచి కమీషన్‌పై ఏజంట్లు కావాలి 25 న. పై. స్టాంపుతో వివరాలకు వ్రాయండి.
AJANTA ART CALENDER Mfg. Co., P. B. No. 255, MADRAS-1

మార్కెట్టుముందు రూములు లీజుకు వేలం నోటీసు

ఇందుమూలముగా యావన్మందికి తెలియ జేయడమేమనగా 24—9—59 తేది సాయం త్రము 3 గంటలనుండి నెల్లూరుజిల్లా కావలి పంచాయతీ కూరగాయలమార్కెట్టు ముందు భాగములో క్రొత్తగా నిర్మించబడిన 10 క్రొత్తరూములను 5 సంవత్సరములు లీజుకు యిచ్చుటకు కూరగాయల మార్కెట్టువద్ద బహిరంగముగా వేలము వేయబడును. పాట పాడదలచినవారు రు. 200/- నగదు డిపా జిటుకట్టుచున్న, రు. 2000/-లకు తక్కువ కాకుండా స్థిరాస్తి పట్టాతోటి, ఆస్తిసర్టిఫికే టుతో, పాటకుముందు దాఖలు చేసుకొన వలయును. యీలము షరతులు ఆఫీసు పని చేయు కాలములో తెలుసుకొనవచ్చును.

వి. పెరుమాళ్లునాయుడు,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.
కావలి పంచాయతీ ఆఫీసు.

నర్సరావుపేట సబార్డినేట్ జడ్జికోర్టులో

Sc. O. S. 87 of 55. E. P. 198 of 58.

తూమిళ్ళపల్లి హనుమయ్య —D. H.
దావులూరి వెంకటరత్నంవగైరా —J. Ds.

గుంటూరు డి॥ నర్సరావుపేట సబు డి॥ లో చేరిన పంతగుడిపాడు గ్రామంలోని ఋణివా దులకు హక్కు భుక్తములుగల వేలము కావల సిన స్థిరాస్తివివరం:- నెం 58 రు పట్టా దాఖలా డి. నెం 496 రు, రూ. 9—2—0 లు శిస్తు గల యం 7—27 ట్లు శేరీ మెరక. సర్కారుపాట రూ. 3000/- లు. వేలం 26—10—59 తేది.

—బొడ్డుచెర్ల వెంకటహనుమంతరావు,
డి హో. వకీలు.

తెనాలి సబు కోర్టులో

S. C. 49 of 58. E. P. 168 of 59.

కొండాలి అంజయ్య —డిక్రీహోల్డరు.
యెనుముల సుబ్బారావు వగైరాలు —జడ్జిమెంటుడెటరు.

పై నెంబరులో జప్తుఅయి వేలము కావల సినఆస్తి గుంటూరు డి॥ రేపల్లె సబ్ డి॥ ఇలాకా ధూళిపూడి గ్రామం తా॥ డి. నెం 405-3.A శిస్తు రూ. 4/- లు గల యం 0—50 ట్లు పూరా మాగాణిభూమి. సర్కారుపాట రూ 1500/-

4. వఅయిటం:- డిటో డి॥ డిటో సబు డి॥ ఇలాకా డిటో గ్రామం తా॥ డి॥ నెం 404-2.A శిస్తు రూ. 2—5—0 లు గల యం 0—29 ట్లు పూరా మాగాణిభూమి. సర్కారు పాట రూ. 870/- లు. వేలం 2—11—59 తేది.

—కేవథిస్తుని ఉమాప్రసాద్,
డి. హో. అడ్వొకేట్.

★ పంచాయతీ ఎన్నికలు ★

(4వ పేజీ తరువాయి)

శ్రీయుతులు కె పురుషోత్తమరావు, కె. నాగరావు, పి వెంకటసుబ్బయ్య, డి. లింగస్వామి, యం. నరసింహం, ఎ పోలయ్య, జూజాతి తిరుపయ్యగారలు ఎన్నుకోబడ్డారు.

సౌత్ ఆములూరు

శ్రీయుతులు మాతిలపాటి సుందరరామా నాయుడు, మద్దిని రామానాయుడు, ఆము లూరు ఆదెయ్య, మద్దిని వీరయ్య, మద్దిని యానాదయ్య, చల్లా కృష్ణయ్య, పుండ్రాళ్ళ తిరుపయ్యగారలు 4 తేది సభ్యులుగా ఎన్ని కయ్యారు.

నందనవనం

కందుకూరు తాలూకా నందనవనం ఎన్నిక 7 తేది జరిగింది. శ్రీయుతులు కోనూరి సిం గయ్యచౌదరి, స్వర్ణ సింగయ్య, షేక్ మహ బూబ్‌సాహెబు, సారా సుబ్బయ్య, ఈదర రామకృష్ణయ్య, స్వర్ణ కొండయ్య, స్వర్ణ రామయ్యగారలు సభ్యులుగా ఎన్నుకోబడిరి.

అక్కంపేట

నెల్లూరు తాలూకా అక్కంపేట పంచా యతీకి 7 తేది జరిగిన ఎన్నికలో, శ్రీయుతులు మునునూరు నారశరెడ్డి, తాటపరెడ్డి కృష్ణా రెడ్డి, పల్లంరెడ్డి రామసుబ్బారెడ్డి, చిల్లకూరు మస్తానరెడ్డి, గిద్దంట వెంకట్రాయులుశెట్టి, మంద వెంకటసుబ్బయ్యగారలు నిష్పోటీగా ఎన్నుకోబడ్డారు.

పాటూరుపాళెం

నెల్లూరు తాలూకా పాటూరుపాళెం పంచా యతీకి శ్రీ కొండ్లపూడి మల్లారెడ్డి, కనపూరు రామిరెడ్డి, కొండ్లపూడి దశరథరామిరెడ్డి, పల్లంరెడ్డి గోపాలరెడ్డి, గోవుల పిచ్చిరెడ్డి, జానా రమణయ్య, గుర్రం మస్తానయ్యగారలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ పోటీలేని ఎన్నిక కృషి. శ్రీ యస్. వి. రెడ్డి గారిది.

అల్లీపురం

11 తేది శ్రీయుతులు సోమిరెడ్డి రాజగో పాలరెడ్డి, పాస్నాల చంద్రశేఖరరెడ్డి, కన్న రామయ్య, శ్రీకతి దానయ్య, రాచగొల్ల నర సింహయ్య, మేకల కృష్ణయ్య, మహమ్మద్ ముస్తఖాసాహెబ్, ఇనుకొండ వెంకయ్య గారలు పోటీలేకుండా ఎన్నికయ్యారు.

గుండెమడకల

ఉదయగిరి తాలూకా గుండెమడకలలో 9 తేది ఎన్నిక జరిగింది. ఒక్క వార్డులోమాత్రం పోటీ వుండినది. ఎన్నికైన సభ్యులు:— దాట్ల ఓబులురెడ్డి, అంకినపల్లె అంకిరెడ్డి, చెరుకూరు నరసనాయుడు, కుంకు చినకొండపనాయుడు, తక్కెళ్లపాటి చెంచురామానాయుడు, అన్నపు రెడ్డి సుబ్బారెడ్డి, బొమ్మ పెద్ద నరసారెడ్డి.

నరసాపురం

నెల్లూరుతాలూకా గ్రామ మిది. పూరు చిన్నదైనా ఎన్నిక చాలాతీవ్రంగా జరిగింది. బత్తెపాటి సుందరరామానాయుడుపార్టీ — మన్నెమాలవారిపార్టీ ఢీకొన్నవి. కడకు నాయుడు — పిడూరు కోటారెడ్డి పార్టీయే గెలిచింది. గెలిచినకోజురాత్రి మైకూరు ద సరా వుత్సవానికి మించింది కాణసంరా కాల్పు! మట్టుప్రక్క గ్రామాలు దద్దరిల్లిన వేమో! పుట్టి 350 రూపాయలు అమ్మ కున్నది. ఇలాంటి దుబారా ఎంతైనా జేయవచ్చు!

ఎన్నికైన సభ్యులు:- పిడూరు కోటా రెడ్డి, బత్తెపాటి యానాదయ్యనాయుడు, మురుగుడు వెంకటకృష్ణయ్య, సరుమూరు

> **నామినేషనే వేయబడని పంచాయతీ!**
>
> పశ్చిమగోదావరిజిల్లా, 4 వేల జనాభాగల పశివేదల గ్రామ పం చాయతీకి 8 మంది సభ్యులు ఎన్నుకోబడవలసి వుండినది. ఎలక్షణరోజు ఎన్నికోద్యోగి వగై రాలంతా పోయారు; ఎలక్షన్ తతంగమంతా తయారైంది. కాని చివరన చూడబోతే ఒక్క స్థానా నికిగూడా ఒక్కరూ నామినేషన్ వేయలేదు. ఎన్నికోద్యోగి టైం అయ్యేవరకు చూచి, యింటికి పోయాడు.
>
> ఇదిబుద్ధిపూర్వకమైన ఎన్నిక బహిష్కరణో? లేక గ్రామస్థుల చైతన్యరాహిత్యమో? తెలియదు. ఎట్లయితేనేమి తనపేరును లోకా నికి పరిచయం జేసుకున్నది పశి వేదుల!

వెంకటశేషయ్య, కట్టపు యర్రయ్య, మరోక యానాది కలస్తుడు.

నిడిగుంటపాళెం

14 తేది జరిగిన ఎన్నికలలో యీ క్రింది సభ్యులు వరుసగా మూడవసర్యాయంగూడా ఏకగ్రీవంగా ఎన్నికైనారు. సభ్యులు:- రావూరు శివరామానాయుడు. చెన్నారెడ్డి రఘురామరెడ్డి, వనమాల సుందరరామరెడ్డి, రావూరు వెంకయ్యనాయుడు, ఎస్. నర సింగ్‌భాషా, మద్దు శంకరయ్య, చెంతాటి సుబ్బ రామయ్య.

పాట్టెంపాడు

9 తేది ఏకగ్రీవంగా శ్రీయుతులు మొవ్వూరు రామరెడ్డి, పార్లపల్లి కృష్ణారెడ్డి, మాటూరి వీరారెడ్డి, పుల్లా రెడ్డి, చిరిశెళ్ళ రత్నయ్య, దారి రమణయ్య, అలగల వెం కయ్యగారలు ఎన్నికైనారు.

ఇది వెంకటాచలం సమితి అధ్యక్షస్థానా నికి పోటీబడే పంచాయతీ.

ఈపూరు

తోటపల్లి గూడూరుఫిర్కాలో పోటీలుం డిన రెండుమూడు పంచాయతీలలో యిదొ కటి. ఇపనాక శివరామరెడ్డి, దువ్వూరు వెంకటసుబ్బారెడ్డి వర్గాలమధ్య పోటీ చాల తీవ్రంగా జరిగింది. చాలాకాలంగా పంచా యతీలో వుండిన శివరామరెడ్డివర్గం యీ దఫా రాలేకపోయింది. వీరికి మూడుస్థానాలు, వెంకటసుబ్బారెడ్డిగారి వర్గానికి అయిదుసీట్లు వచ్చినవి. ఎన్నికైన సభ్యులు:— ఇపనాక శివరామరెడ్డి, ఈపూరు వెంకటరెడ్డి, పాముల సుబ్బడు, వెంకటేశ్వర్లు, అట్టేలి సాయము, దువ్వూరు వెంకటసుబ్బారెడ్డి, దువ్వూరు రంగారెడ్డి, పేర్నటి వెంకటసుబ్బారెడ్డి.

ఇక్కడగూడా జిల్లా పంచాయతీ అధికారి చివరి నిముషపు అక్రమ ప్రవేశం వుండనే వుండినదట. ఎన్నికరోజు (14 తేది) వుదయం 4 వ వార్డు ఓటర్లు 50 మందిని 5 వ వార్డుకు చేర్చుతూ వుత్తర్వును జవాను తీసుకొనివచ్చా డట. కాని అప్పటికే నామినేషన్లు దాఖలై, ఓటర్లు యాదాలో వున్నందున, ఎన్నికాధికారి ఆవుత్తర్వును పాటించకుండా నిరాకరించడం జరిగిందట.

లేబూరు

కమ్యూనిస్టులకు గుమ్మస్తున్న గిన్ని మైన పార్టీల గ్రామంయిది. రావణాసురుని కాష్టంవలె నిత్యం ఘర్షణలతో తగులబడు తున్న గ్రామం. ఈ గ్రామంలో 10 తేది పంచాయతీ ఎన్నిక జరిగి శ్రీ తిక్కవరపు రామచంద్రారెడ్డిపార్టీవారు ఆరుగురు; శ్రీ దేవి రెడ్డి రామచంద్రారెడ్డిగారి పార్టీవారు యిద్దరు ఎన్నికైనారు. ఎన్నిక పూర్తి అయ్యేవరకు ఎలాంటి దుర్ఘటన జరుగలేదు. పూర్తి అయిన వెంటనే కొంతసేపు రాళ్ళతో యుద్ధం జరిగిందట. ఇంత తేలికగా ఎన్నిక జరిగిపోవ డం పంతోషించదగిన విషయం.

ఎన్నికైన సభ్యులు:- తిక్కవరపువారి వర్గం — తిక్కవరపు రామకృష్ణారెడ్డి, నోస్ల వెంకురెడ్డి, పీకిరెడ్డి సుబ్బారెడ్డి, యింటకర్ల దశరథ రామరెడ్డి, కందాటి ఆదెయ్య, నారాది పెంచలయ్య; దేవిరెడ్డివారివర్గం:- బంపాల లింగయ్య, నెల్లూరు సుందరరామరెడ్డి.

పాదలకూరు

పాదలకూరు ఎన్నిక 4 తేది జరిగింది. పొదలకూరు, లింగంపల్లె వార్డులనుండి శ్రీ దేగా రామరెడ్డిగారి వర్గీయులు: విల్టేపల్లి యిద్దరు సభ్యులుమాత్రం సుందరరామా నాయుడు పార్టీవారు వచ్చారు.

ఎన్నికైన సభ్యులు:— శ్రీయుతులు దేగా రామరెడ్డి, తూపిలి వెంకురెడ్డి, కొంగి పెంచ లయ్య, నన్నా రామయ్య, పుల్లాపు మస్తాన రెడ్డి, చప్రం సుబ్రహ్మణ్యం, గోర్ల చెంచు రామయ్య, బొలిశెని కామాక్షయ్యగారలు.

వరిగొండ

వరిగొండ పంచాయతీ ఎలక్షను 10 తేది జరిగింది. పాత ప్రెసిడెంటు శ్రీ కామిరెడ్డి దశరథరామరెడ్డి, ఆలూరు రమణారెడ్డి, వరి గొండ గోపాలకృష్ణయ్య, గుండాల శేషా రెడ్డి, ఆరుగుంట సుబ్బరామరెడ్డి, కోసూరు కేశవులు, షేక్ ఖాదరుసాహెబు, బొడ్డు శేషయ్యగారలు ఎన్నికయ్యారు.

సర్వేపల్లి

రామరావణ యుద్ధంగా జరిగిన ఎన్నిక లలో యిదొకటి. సర్వేపల్లి ఉపఎన్నిక సమ యంలో ఏర్పడిన కాంగ్రెస్ వర్గాలు— జిల్లా స్థాయిలో సమసిపోయినట్లు కనుపించినా— యిక్కడమాత్రం అప్పడప్పుడు తలెత్తుతూ, విజృంభిస్తూ వుంటవి. జిల్లా నాయకులిద్దరూ యిప్పుడు ఒకటే అయినా, ఇలాంటి గ్రామా లకు సంబంధించిమాత్రం— బహిరంగంగా గాక పోయినా— తమ సహాయ సానుభూతులను తమతమ వర్గాలకు అందివ్వడం జరుగుతున్నది.

సర్వేపల్లి ఎలక్షన్ 10 తేది జరిగింది. శ్రీయుతులు పరిది రెడ్డి ధర్మారెడ్డి, చిట్టమూరు సుందరరామరెడ్డి, తెనాలి సోమయ్య, పాల కుర్తి సుబ్రహ్మణ్యం, బొమ్మ పుల్లయ్య, ముస్తఫా, నరసయ్య, పండి చెంచయ్యగారలు ఎన్నికైనారు. ఇందులో మొదటి అయిదు మంది శ్రీ ధర్మారెడ్డి వర్గంవారని; తర్వాతి యిద్దరు శ్రీ జేబుగోపాలరెడ్డి పక్షంవారని; చివరి సభ్యుడు తటస్థుడని తెలుస్తున్నది.

బొమ్మ పుల్లయ్య, పండి చెంచయ్య గారలు పోటీలేకుండా ఎన్నికైనారు.

ఈ ఎన్నికలోగూడా జిల్లా పంచాయతీ ఆఫీసు పాక్షికాల్లాభమం వుండినదని ఆరోపి స్తారు తెలిసినవారు.

ఎన్నికానంతరం యిరువర్గాలకు సంబం ధించిన కొందరు చేయి బలు కలుపుకోవడం గూడా జరిగిందట.

కృతి సమర్పణోత్సవములు

'కర్ణ చరిత్ర'

విద్యామంత్రి అధ్యక్షతన శ్రీ తిక్కవరపు రామరెడ్డిగారికి అంకితమివ్వబడింది

'మందారిని' సంపాదకులు శ్రీ మరుపూరు కోదండరామరెడ్డిగారిచే రచింపబడిన 'కర్ణ చరిత' కృతిసమర్పణోత్సవం, 6 తేది సాయంకాలం, నెల్లూరు పురమందిరంలో విద్యాశాఖామాత్యులు శ్రీ యస్.బి.పి. పట్టాభిరామారావుగారి అధ్యక్షతన జరిగింది. పెక్కుమంది కవులు, పండితులు, సారస్వత ప్రియులతో హాలు క్రిక్కిరిసిపోయింది. ఇంతమంది విద్యావంతులు నెల్లూరు సాహిత్యసభలో పాల్గొనడం చాల అరుదు.

శ్రీ కోదండరామరెడ్డిగారు మొదట మాట్లాడుతూ, తన జీవితంలో యీ కృతిసమర్పణోత్సవం రక్తికట్టిన ఘట్టమని చెప్తూ, యీ 'హామాంకిత' కార్యక్రమానికి మంత్రి శ్రీ పట్టాభిరామారావుగారు అధ్యక్షత వహించడం తన సుకృతమని ఆనందాన్ని వెల్లడించారు. తన భావనాస్వప్నమును కోరకుండా, ప్రతిఫలాన్ని ఆశించకుండా, తన దీనస్థితిలో దీర్ఘదృష్టితో శాశ్వత జీవనమార్గాన్ని చూపిన శ్రీ తిక్కవరపు రామరెడ్డిగారి మహోన్నత దానపరతను శ్లాఘించారు.

అనుదినం పెరుగుతున్న యీ ఆశ్చర్యకర కొంటున మహాదానశీలుడైన కర్ణుని పవిత్ర చరిత్రను, యీ దానకర్ణుడు శ్రీ రామరెడ్డిగారికి సమర్పిస్తున్నానన్నారు.

కవి, సాహితీ విమర్శకులు, 'అభినవ తెనాలి రామలింగకవి' అయిన శ్రీ దీపాల పిచ్చయ్యశాస్త్రిగారు కృతికర్తను ఆశీర్వదిస్తూ, యీ కావ్యంలోని మెచ్చుకోదగిన విశేషాలు తిక్కన కర్షించినవని, యిది నిజంగా కర్ణచరితం గాదని, భారత కథా సంగ్రహమంటే సముచితంగా వుంటుందని అన్నారు. ఈ కావ్యాన్ని శ్రీ రామరెడ్డిగారికి అంకితమివ్వడం ఎంతో సముచితంగా వున్నదన్నారు.

ఈ కృతి సమర్పణోత్సవ విజయాన్ని కోరుతూ వచ్చిన సందేశాలను శ్రీ ఆకిలి మల్లికార్జునయ్యగారు చదివారు.

కృతిభర్త శ్రీ తిక్కవరపు రామరెడ్డిగారు, కృతికర్త శ్రీ మరుపూరు కోదండరామరెడ్డిగారికి అర్థవెయ్యిన్నీ నూటపదహారులు, చందన ఫలపుష్ప నూత్నవస్త్ర సహితంగా సమర్పించారు. కర్ణ ప్రశస్తి గావించారు. వచనమును కవిత్వంగా వ్రాయగలశక్తి శ్రీ కోదండరామరెడ్డిగారిలో కలదన్నారు.

కడపట విద్యామంత్రి శ్రీ పట్టాభిరామారావుగారు మాట్లాడుతూ, కర్ణుడి పాత్రను తీసికొని, మూసపోసి, శ్రీ కోదండరామరెడ్డిగారు ఉదాత్తంగా యీ కథను చెప్పారన్నారు. ఇంత సమాసభూయిష్టంగా, సంస్కృతపద భూయిష్టంగా లేకుంటే బాగుండేదన్నారు. శ్రీ కోదండరామరెడ్డి విమర్శనాశక్తిని మంత్రిగారు అభినందించారు. ఇటువంటి గ్రంథాలను వారింకా వ్రాయాలనీ, వారికి శక్తిని నిర్మాణాత్మకంగా, సరైన పద్ధతిన వుపయోగపెట్టవలసిందిగా కోరారు. కృతిభర్తకు, కృతికర్తకు మంత్రిగారు తన ఆశీస్సులందజేశారు.

వర్ధమాన సమాజం కార్యదర్శి శ్రీ పి. వి. రమణారెడ్డిగారు వందన సమర్పణం గావించారు.

—మా. వి

రామాయణ కథామృతం

నెల్లూరు న్యాయవాద ప్రముఖులు శ్రీ మామిడిపూడి రామకృష్ణయ్యగారు తాను రచించిన 'శ్రీ మద్వాల్మీకి రామాయణ కథామృతము' కృతిని తన సోదరుడు ఆచార్య మామిడిపూడి వెంకటరంగయ్యగారి దంపతులకు 'భక్తిపూర్వకంగా' యీ నెల 12 తేది, పురమందిరంలో జరిగిన కవిపండిత ప్రత్యేక సభలో సమర్పించారు. నాటి కృతిసమర్పణోత్సవ సభకు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తులు శ్రీ పి. సత్యనారాయణ రాజుగారు అధ్యక్షత వహించారు.

కృతిభర్త ఆచార్య మామిడిపూడి వెంకటరంగయ్య కృతజ్ఞతను ప్రకటిస్తూ, సారస్వత వాఙ్మయములకు కేంద్రస్థానము, తనకు జన్మస్థానమూనైన నెల్లూరుపట్టణంలో తనకీ గౌరవం లభించడం గొప్ప విశేషమనీ, యీ కార్యక్రమానికి తన విద్యార్థి జస్టిస్ సత్యనారాయణరాజు అధ్యక్షత వహించుట తన అదృష్టమనీ చెప్తూ, వారికి తనకుగల సంబంధమును వివరించారు. పండిత పామర రంజకంగా యీ గ్రంథం వ్రాయబడిందనీ, ఆంధ్ర సారస్వత ప్రపంచము అభిమానించదగినదనీ చెప్పారు.

పిమ్మట ఆచార్య వెంకటరంగయ్యగారు, తన తమ్ముడు శ్రీ మామిడిపూడి రామకృష్ణయ్యగారికి, రామాయణ కథామృతమును పురాణముగా పఠించుచున్న శ్రీ మోచర్ల రామకృష్ణకవికి, కృతజ్ఞతా పూర్వకముగా నూతన వస్త్రాలను సమర్పించారు.

తర్వాత శ్రీ మోచర్ల రామకృష్ణయ్యగారు ముచ్చటిస్తూ యీ కృతి సమర్పణము శ్లాఘనీయమన్నారు. శ్రీ రామకృష్ణయ్యగారు తన భావములను, పద్యరూపంగా చదివి వినిపించి, తాను రచించిన అభినందన పత్రమును, సభాధ్యక్షులకు, కృతిభర్తకు, కృతికర్తకు సమర్పించారు. పెద్దలు పంపిన సందేశములను సభలో చదివారు. విశ్వనాథ శ్రోతులుగారు శ్రీ మామిడిపూడి రామకృష్ణయ్యగారికి "రామాయణ సంరక్షక" అను బిరుదమును ప్రసాదించారని వెల్లడించారు.

కడపట సభాధ్యక్షులు జస్టిస్ శ్రీ పి. సత్యనారాయణరాజుగారు ఉపన్యసిస్తూ, ఆచార్య వెంకటరంగయ్యగారి గుణవిశేషములను, వారిసేవల నుగ్గడించారు. శ్రీ వెంకటరంగయ్యగారి ఆదర్శ కుటుంబమును శ్లాఘించారు. చక్కని శైలిలో రచింపబడిన రామాయణ కథామృతమును, తన సోదరుడు శ్రీ వెంకటరంగయ్యగారికి, శ్రీ రామకృష్ణయ్యగారు అంకితమివ్వడం సముచితంగా వుందన్నారు జస్టిస్ సత్యనారాయణరాజుగారు.

శ్రీ మోచర్ల రామకృష్ణకవిగారు, "రామాయణ కథామృతము"లోని సీతాకళ్యాణ భాగమును, మనోజ్ఞంగా, రసవత్తరంగా చదివి సదస్యుల హృదయాలను రంజింపజేశారు.

—మా. వి.

సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి

సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా శ్రీ భువనేశ్వర్ ప్రసాద్ సిన్హా నియమించబడ్డారు. శ్రీ సిన్హా పాట్నా హైకోర్టు జడ్జిగా, నాగపూర్ హైకోర్టు ప్రధానన్యాయమూర్తిగా సుప్రీంకోర్టు జడ్జిగా పనిచేశారు.

*** ఎఱ్ఱాప్రగడ ***

రచయిత:
శ్రీ భైరవరపు త్రివిక్రమరావు

*

ఓ కవిసింహా! నీ మృదు
 మనోజ్ఞ సమాసము లర్థగర్భితా
పాకము నవ్యరమ్య కవ
 వర్ణనముల్ కవియించి తెన్గులో
లోకములందు నిత్యము
 విలోకన జేయుచు నీకునై నమో
వాకము సల్పుచున్న కవి
 పండితవర్గము కంధుదామరో!

నవరస శారదరాత్రి బుట్టి
 వనిలోసం జొచ్చి కావ్యాంశ సం
భవ సాధ్వీరసభావ సద్గుణ
 లసత్ సన్మాతృకలన్ దీర్చితే!
అవలోకింప భవన్మనోజ్ఞ
 కవితా చతుర్వ్యూహ సాటియే
కవితో ద్యానవనీవిహార
 విలసత్కావ్యాంగనా సంఘముల్?

నీ రసోపేతవర్ణితఘట్టముల్ కావ్య
 శాలకు మేల్మి అంబరము లయ్యె!
భావయుక్తాన్వితపద్యరాశి కవితా
 నారికి పద్మాభరణంబు లయ్యె!
సలలిత మృదుపదసమ్మేళ నీకావ్య
 రమణికి రత్నహారంబు లయ్యె!
రమ్యార్థశబ్దసంగ్రహమువైదిత్రి కా
 వ్యవధూటికి మధుర భావ లయ్యె!

ఆంధ్రభాషకు నీవిడి సరిసేవ!
చావు లేదయ్య నీ యశశ్చంద్రికలకు
ఆకసంబున తార లున్నంత దనుక!
అందుకొనుము ఎఱ్ఱన! మా నమోంజలులను!

పంచాంగం

నిమ్మగడ్డ వేంకటేశ్వరశాస్త్రి

వర్షము

సెప్టెంబరు 19 తేది మొదలు 25 తేదీ లోగా వర్షం కురియును.

మహాలయ పక్షములు

అక్టోబరు 2 తేది వరకు మహాలయ పక్షములు.

ఉత్తరకార్తె

సెప్టెంబరు 13 తేది తెల్లవారుజామున గం. 4–33 మొదలు 27 తేది రాత్రి గం. 8–7 వరకు ఉత్తర కార్తె.

సెప్టెంబరు తిథులు

19. శని	విదియ	ఉ.	6–45 గం.వ
20. ఆది	తదియ	ఉ.	7–57 గం.వ
21. సోమ	చవితి	ఉ.	9–28 గం.వ
22. మంగళ	పంచమి	ప.	11–25 గం.వ
23. బుధ	షష్ఠి	మ.	1– 2 గం.వ
24. గురు	సప్తమి	మ.	2– 4 గం.వ
25. శుక్ర	అష్టమి	సా.	4–35 గం.వ

పసిరికలు - కామెర్లు
భయపడపనిలేదు
డాక్టరు సి. రామయ్యంగారు,
రంగనాయకులపేట – నెల్లూరు.

ఆయిల్ ఇంజన్ అమ్మబడును
* * *
లిస్టర్ ఇంజన్ 10 H.P. ఒకటి ఆర్డరులో వున్నది. - [illegible]
—యన్. రామానుజరావు, 6/147, పార్కు వీధి, స్టోన్‌హౌస్‌పేట - నెల్లూరు.

సంతృప్తిని సౌందర్యాన్ని రెంటినీ ఇవ్వగలరు

గుండాల
వెంకట సుబ్బారెడ్డి అండ్ సన్సు
నగల వర్తకులు
చిన్నబజారు — నెల్లూరు

గర్భనిరోధిని
స్త్రీలు బహిష్టయినప్పుడు సేవించినచో యికమీదట గర్భం రాకుండా ఆపును. ఆరోగ్యంకు భంగంలేదు. 1 సీసా వెల 11–25 న.పై. పైకం అడ్వాన్సు పంపాలి.
డాక్టర్ రత్నం సన్సు,
[illegible]
ఆజంపురా మార్కెటువద్ద – హైద్రాబాదు-2

పండిత డి. గోపాలాచార్యులవారి
అరుణ
ఆయుర్వేదాశ్రమం (ప్రైవేట్) లిమిటెడ్
మద్రాసు-17


నెర్వటాల్
నరములబలహీనతకు–రక్తపుపోటుకు
బంగారము, ముత్యములు మొదలగు విలువగల భస్మసంపుటిచే తయారుచేయబడినది. ఇది నరముల బలహీనతనెల్ల హరించి చక్కని దేహదారుఢ్యమొసగును. నిస్త్రాణ, నిస్సత్తువ, మలబద్ధకము, కాళ్లుతీత, తలతిరుగుట, పాలిపోవుట, కాళ్లు చేతులు మంటలు, తిమ్మిరులు, చెవిలో ధ్వని, సరిగానిద్రపట్టకుండుట, సంభోగశక్తి నష్టము మొదలగువాని నన్నిటిని నిర్మూలించి, మంచికాంతిని, మనోల్లాసమును కలిగించుటలో యిది మించిన ఔషధము మరొకటి లేదు.
8 ఔ. సీసా 5–75 న.పై.
ఇండియన్ మెడికల్ హౌస్
విజయవాడ
బ్రాంచి: రాజవీధి — నెల్లూరు

భాగవత కథలు

(2-వ పేజీ తరువాయి)

మ గురుడను మించిన శ్రేయంబులేదని తొల్లి భూమి బ్రహ్మతో పలికెను. ఎందరో రాజులు పనుగొని గొప్ప రాజ్యసంపదలను పొంది గర్వోన్మత్తులైయుండిరి. ఇప్పుడు వారేరి? వారితోగూడ సిరిని మూటగట్టుకొని పోగలిగిరా? వారు నామమాత్రమైనను మిగిలియున్నారా? శిబి ప్రముఖులు శ్రీరామాదులు కోర్కెలనుతీర్చి కీర్తివంతులైరి. అట్టివారిని కేటికిని సాటివచ్చువారము కాదా. గురుసత్తమా! మీరు చెప్పినట్లు ఈ విప్రోత్తముడు నిజముగా నారాయణుండేయైన వాని చేయి క్రిందుగాగా నాచేయి మీదగనుండుట నా భాగ్యము కాదే! కనుక దుస్థితిపాలైనను ఆడినమాట తప్పజాలను. నా రాజ్య సంపదలు పోయినను నా సత్యధర్మములను విడువను. ఇతడు విష్ణుకేయైన నా జన్మ తరించును. అని వినయ కుతూహలముతో పలికిన బలికి శుక్రాచార్యుడు కోపించి, "నా యాజ్ఞ నతిక్రమించితివి కావున నీవు శీఘ్రంగా పదభ్రష్టుడవగుదువు" అని శాపంబిడెను. శాపగ్రస్తుడైనను బలిచక్రవర్తి సత్యధర్మపాలకుడై ప్రియసతి వింధ్యావళి బంగారు కలశంబుల జలకంబులంగొని ధారపోయుచుండగా ముందావటుని పాదద్వయముకడిగి శిరమున చల్లుకొని భూదానమునకు నియుక్తుడై కలశమున నీరుపోయుచుండగా శుక్రాచార్యుడు కలశరంధ్రమున నడ్డుపడి నీరుపడకుండ వారింపబోయెను. హరి సుక్రుని బుద్ధి గ్రహించి వెంటనే దర్భపోచతో నాకలశ రంధ్రమును పొడవగా శుక్రుడు కన్నుపోయి ఏకాక్షియయ్యెను. తదుపరి బలి యథావిధముగా వామనమూర్తికి మూడడుగుల నేల భూదానముచేసెను. పంచభూతములు బలిదానమును పొగడిరి. దేవాదులు బలి విశాల దాన హృదయమును పొగడిరి. అంతరిక్షమునుండి పుష్పవృష్టి గురిసెను. దేవ తూర్యములు మ్రోగెను.

అంత వామనమూర్తి విశ్వరూపమును దాల్చి ఆకాశమంతుడై బ్రహ్మాండమునంతయు తన మేని కప్పివైచి మొదటి పాదంబున భూమినిం గప్పి రెండవ పాదమున అంతరిక్షమునంతయు నావరించెను. జగములెల్ల దాటిపోయిన త్రివిక్రముని పాదమును లోకపాలురందరు మ్రొక్కి పూజించిరి. నాభిసంభవుడైన బ్రహ్మ వారి ఉన్నత పాదంబును తన మండలోదకముతో ప్రక్షాళనము గావింప నాజలము వినువీథిని ప్రవహించివచ్చి భూలోకముచేరి నేటి గంగానదియై వర్ధిల్లుచున్నది. అట్టి సమయమున దానవేంద్రుని రాక్షసభటులు హరి తమ్ము మోసగించెనని కోపోద్రిక్తులై విజృంభించియున్న విశ్వరూపునిపైకి దాడిసలిపిరి. అంతక్కనులను హరి పరిచరులగు సునంద నంద జయ జయంతాదులు ఎదుర్కొని కదనంబున దిగిరి. అప్పుడు బలిచక్రవర్తి శుక్రశాపంబును తలపోసి తనభటులనుగాంచి, "మనకు మున్ను సాయంబైన ఈశ్వరుడు నేడు విపరీతుడయ్యెను. కాన మనకు పోరుసలుపు సమయము కాదు." అని చెప్పి వారల నివారించెను. హరి మనోభీష్టంబు నెఱిగిన గరుత్మంతుడు బలిని వారుణపాశంబుతో బంధించెను. సర్వసంపదలు గోల్పోయి ఎట్టి చింతయు లేక నిశ్చల స్వభావుడై కట్టుబడియున్న బలిని గాంచి వామనుడు, "దానవా! నాకు పదత్రయ భూమి నొసంగెదనంటివి. నా ఒక పాదమునకు భూమిని, మఱియొక పాదమునకు స్వర్గలోకమును గప్పితిని. మూడవ యడుగునకు స్థలమెందు దానమిచ్చెదవు? అర్థికిత్తునని ఈయక మాట తప్పిన దురాత్ముడు నరకమునకు పోవుట తథ్యము. కావున నీవు కొంతకాలము దుర్గతిం బొమ్ము. లేకున్న నా మూడవ పదంబిమ్ము" అని పలికిన వటునిం గాంచి బలి "దేవా! నా మాటలు అనృతమూడదు. నేను బొంకజాలను. కాన నీ మూడవ యడుగున నా శిరము నాక్రమింపుము. అంతనేను కృతార్థుడనగుదును." అని వచించుచుండ బలి తాతయగు ప్రహ్లాదుడట కేతెంచి హరికి మ్రొక్కి, "దేవాదిదేవా! తొల్లి నీవే ఇంద్రపదంబు నొసంగి మరల నీవే గొనుట గొప్ప శుభము కాదే. ఐశ్వర్య సంపదలతో గర్వాంధకారమున చిక్కుకొనిన వీనిని కరుణించి రక్షించుట పాడిగాదే?" అని వేడుకొనెను. అంత బలి పత్ని, తదుపరి బ్రహ్మ బలిరక్షణకొఱకు నారాయణుని ప్రార్థించిరి. అంత శ్రీ మహావిష్ణు బలిని పాశవిముక్తునిజేసి కరుణించి సావర్ణికమనువు వేళ నితడు దేవేంద్రుడై సకల భువనంబులు పాలింపగలడు." అని పలికి బలినిగాంచి, "నీవంతవరకు సుతలమును పాలింపుము. నా చక్రంబు నిన్ను కాపాడును. నేను ఎప్పుడు నీకడనేయుండి నిన్ను రక్షించుచుందును. నీకెల్లప్పుడు నేను దర్శనమిత్తును. నీకీర్తి యాచంద్రార్కముగా ముజ్జగముల నిలిచియుండగలదు." అని దీవించి శ్రీమన్నారాయణుం డగోచరుండయ్యెను.



సీతారామ జనరల్ స్టోర్సు ఏజన్సీస్, విజయవాడ

పాత్రుడుగారి బాలసంజీవిని (రిజిష్టర్డు)
పిల్లల లివర్ అండ్ స్ప్లీన్ వ్యాధులను నివారించును
డాక్టర్ పిల్లా పాపయ్యపాత్రుడు అండ్ బ్రదర్స్
19, దక్షిణమాడవీధి - మైలాపూరు - మద్రాసు-4. ఫోన్ నెం. 71354 ఐ.
బ్రాంచి:- 7, శారంగపాణికోవెల తూర్పువీధి - కుంభకోణము.
అన్ని మందులషాపులలోను దొరకును

మోపాడు ప్రాజెక్టు దుస్థితి

(4-వ పేజీ తరువాయి)

గడచిన సంవత్సరం కొన్ని పైరు చేసికొన్నారు. ఈ సంవత్సరమున్నా అదేగతి కాబోవుచున్నది. చెరువులో యీనాడు 12 అడుగుల నీరువున్నది. రైతులు నాట్లుపోసికొని కనిపెట్టుకొని కూర్చునియున్నారు. చెరువుకు వర్షాలు కురిసి ఎక్కువగా నీరు రానిదిమాత్రం నీరు వదలబడదని అధికారులు శాసించియున్నారు. వాస్తవంలో, ఆ నీరు ముక్కుచేసి కొనుటకే చాలదు.

ఈ చెరువును ఇటీవల నెల్లూరు జిల్లా కలెక్టరు వారు తనిఖీచేసి, వాస్తవ పరిస్థితిని పరిశీలనచేసి వున్నారు. రైతులు, ఇతరులు అనేక విన్నపములు దాఖలుచేసుకొని వున్నారు. ముఖ్యంగా ఈ చెరువుకు నీటికొరత లేకుండా చేయుటకు 'పాలేరు' నుండి ఒక వరవకాలువను త్రవ్వించుట చాల అవసరమని చెప్పుకున్నారు. దాని పరిశీలనకొరకు ఇదివరలోనే అధికారులకు వుత్తర్వులు వచ్చివున్నవి. కాని ఇంతవరకు పని ప్రారంభించలేదు. గవర్నమెంటువారు, యీ మూడు తాలూకాలలో కొంతవరకు కఱవు తీర్చగల యీ పనిని సత్వరమే ప్రారంభించవలెనని కోరుచున్నాము. రైతులందరి అభిలాషను నెరవేర్చ గలిగిన వారగుదురు.

— పి. సోమయాజులు
జిల్లా కాంగ్రెస్ కార్యవర్గ సభ్యుడు

*

మోపాడుప్రాజెక్టు దుస్థితి

యిప్పటివరకు 12600 యకరాల భూములలో పత్తుపైర్లు పెంచబడి వర్షాలు లేనందువలన రిజర్వాయరులో నీటికొరతవలన పశువులకు మేతక్రింద వుపయోగించడం జరుగుచున్నది. యీ సంవత్సరం వరిపైరు పండే పరిస్థితి కనుపించలేదు. ఆహారకొరత పూర్తిగా ఏర్పడగలదు. ధాన్యపు డిపోలు ప్రభుత్వం వెంటనే పెట్టకతప్పదు. వచ్చే సంవత్సరమయినా పూర్తిపంట పండుటకు యీ ప్రాజెక్టును పూర్తిమేలు చేకూర్చే పాలేరు, నీరెల్లవాగులనుండి పల్లయిచానలు తీయుటకు ప్రభుత్వం వెంటనే శ్రద్ధవహించవలెను.

— సందిరెడ్డి శేషయ్య

మోపాడు రిజర్వాయరు: కలెక్టరువద్దకు రాయబారం

మోపాడు ప్రాజెక్టు తనిఖీకి వచ్చిన జిల్లా కలెక్టరు శ్రీ యం. యం. బేగ్‌ను, గత 28 తేది, రైతు రాయబారవర్గం ఒకటి పామూరులో కలుసుకొని, రైతుల సంతకాలతో ఒక నివేదిక సమర్పించారు. మోపాడు ప్రాజెక్టు క్రింద మాజేర్లకొక్కతూరికూడా పండక ప్రజలు వలసపోవలసిన స్థితి కలుగుతున్నదని, పశువులకు మేతలేక అల్లాడుతున్నవని, కావున ఈ రిజర్వాయరుకు పాలేటినుండి కాలువత్రవ్వి, యీ దుస్థితిని బాపవలసిందిగా నివేదికలో కోరారు. దీనికయ్యే ఖర్చులో రైతులుకూడా కొంతభరించగలరని చెప్పారు. ఈ పాలేటి పథకం అమలు జరిగితే, యీ ప్రాంతం సుభిక్షంగా వుండగలదు.

ఈ రాయబారంలో శ్రీ జిల్లా వెంకటేశ్వర్లు, మునగాల నారాయణరెడ్డి ప్రభృతులు పాల్గొన్నారు.

—కొల్ప తిరుపతినాయుడు.

★★ పల్లెలు ★★

[4వ పేజీ తరువాయి]

లను ఆముదాలలో పెట్టుటకు ప్రయత్నించవలెనని, ప్రతి 150 జనాభాకు ఒక చౌకడిపో పెట్టవలెనని కోరినారు.

* * *

ఉల్లిగడ్డ ధర పెరిగిపోయింది. పసుపువున్నా కొనువారెవ్వరు లేరు. వీశ రూ 2-4-0 లు వంతున అమ్ముతున్నారు. కాఫీసేవకులకు యీ పరిస్థితి చాలభారంగా, బాధాకరంగా వున్నది. —ఓ. వి.

సూళ్లూరుపేట సన్మానం

కావూరి కిష్టాన సమితిసభ్యులు, పౌరులు, గత 31 తేదీ సమావేశమై కాళంగి డాక్టరు మహాకాళి బలరామయ్యగారిని ఘనంగా సన్మానించుటకు ఒక కమిటీని ఏర్పరచారు. ఈ సమావేశానికి పంచాయతీ అధ్యక్షులు శ్రీ ఎల్లసిరి రామకృష్ణారెడ్డిగారు అధ్యక్షత వహించారు.

సన్మాన సంఘానికి శ్రీ యం. వి. రాఘవులుశెట్టిగారు అధ్యక్షులు, శ్రీయుతులు బి. వెంకటేశ్వర్లుగుప్త, మాదల రామయ్య గారలు కార్యదర్శులు.

పాకు సబ్ ఆఫీసుకావాలె!

పెదారికట్లలో 25 ఏండ్లనుండి బ్రాంచి పోస్టాఫీసు వుంటున్నది. రెండు సంవత్సరాల క్రితం పోస్టల్ ఇన్‌స్పెక్టరుగారు వచ్చి వ్యాల్యూ రిటరిన్స్ పరిశీలించారు. ఇది సబ్ ఆఫీసు చేయుటకు తగివున్నదనివారు పై అధికార్లకు వ్రాసినట్లు తెలుస్తున్నది. ప్రస్తుతం కార్డులు, కవర్లు, రివిన్యూస్టాంపులు దొరకక యిబ్బంది పడుతున్నాము. పోస్టల్ శాఖవారు పంపు యిండెంటు ఒక్కరోజుకు సరిపోతున్నది. కావున యీ బ్రాంచి ఆఫీసును సబ్ ఆఫీసుజేసి, మా అసౌకర్యాన్ని తొలగింతురని కోరుతున్నాము.

—యం. వి. సుబ్బారావు.

తిప్పవరప్పాడువద్ద బస్ క్రింద బాలుని మరణం

15 తేది ఉదయం వెంకటగిరినుండి వస్తుండిన వెంకటగిరి బస్ క్రింద తిప్పవరప్పాడు గ్రామంలో 7 సంవత్సరాల బాలుడుపడి దుర్మరణం చెందాడు. పాఠశాలను, బస్ రాకపోకలు అత్యధికంగావుండే ఆరోడ్డునుండి, వేరొకచోటుకు మార్చడం, బిడ్డల ప్రాణ రక్షణకు అత్యవసరం. —ఓ. వి.

సహకార వ్యవసాయం

(4వ పేజీతరువాయి)

కార సంఘాలను స్థాపించడం వుపయుక్తంగా వుంటుందనికూడా తీర్మానంలో వెలిబుచ్చబడింది.

తమ యీ తీర్మానాన్ని ప్రణాళికాధికారులకు, నిజలింగప్ప కమిటీవారికి పంపుటకు కూడా నిర్ణయించబడింది.

—మా. వి.

పిఠాపురం శర్మగారి
తేలుమందు (రిజిష్టర్డు)
15 నిమిషములలో గుణము.
24 బిళ్లల సీసా రూ. 1-50. ఖర్చులు వేరు.
తేలుమందుడిపో- తణుకు
పశ్చిమ గోదావరి జిల్లా.

చిత్రజగత్

'భద్రం' సమీక్ష

పామరజన రంజక చిత్రం

★ శభాష్ రాముడు ★

'మిస్సమ్మ' గోదావరి వరదల్లో ఉన్న ఆస్తి అంతా కొట్టుకుపోయి, సంసారాలు, జీవితాలు చితికిపోయిన కొంతమంది హైదరాబాదు చేరుకొని ఏం చేశారో చెప్పడం, 'శభాష్ రాముడు' ఉద్దేశం. ఈ చెప్పేయడం, కథని, కొన్ని సన్నివేశాలను, రెండు మూడు పాటల బాణీలను, వ్యక్తిత్వ ధోరణులను, బొంబాయి నుంచి దిగుమతి చేసుకొని, దర్శకులు సి. ఎస్. రావు ఉత్సాహంగా పామర జనులకానందం కలిగించే విధంగా చేశారు.

రాజమండ్రి వాస్తవ్యుడు, స్థితిమంతుడు రామచంద్రరావు గోదావరి వరదల్లో ఉన్న ఆస్తి అంతా పోగొట్టుకొని, పొట్టచేత పట్టుకొని, పెళ్లాం బిడ్డలను వెంటబెట్టుకొని మూడుకోట్ల ఆంధ్రుల ముఖ్యపట్టణాన్ని చేరుకుంటాడు. అక్కడ, అప్పటికే బాగా పెరిగివున్న పొట్టను ఎలా పోషించుకోవాలా అని కాసేపు ఆలోచించి, దొంగతనం కన్నా ప్రజాధనం తినడం కన్నా ఎంతో మంచిది కాబట్టి రిక్షాలాగాలని నిశ్చయించుకుంటాడు. అ పైన, కనబడ్డవారికందరికీ ఒట్టి పుణ్యానికి లోకం పోకడలు, నీతివాక్యాలు ఉపదేశిస్తూ, మధ్య మధ్య గట్టి ఉపన్యాసాలు చేస్తూ, వీధుల్లో అందరూ చేతివంపుడిగి తమాషా చూస్తున్నా, అతని రిక్షా తొక్కుతుంటే బస్సులు, కారులు అన్నీ ఆగిపోవలసివచ్చినా పట్టించుకోకుండా, హైదరాబాద్ అంతా రిక్షా తొక్కుకుంటూ తిరిగి, తన క్రింద ఒక రిక్షావాళ్ళ సంఘాన్ని కూడా ఏర్పాటుచేసుకొని, వచ్చిన డబ్బంతా తమ్ముడికి కాలేజీ చదువుకు ఖర్చుపెడుతుంటాడు. తమ్ముడు చదువు పూర్తిచేసుకొని, ఆ ఊరి పోలీసు కమీషనర్ గారి అమ్మాయి హృదయాన్ని సంపాదించుకొని, పరీక్ష పాసయినమర్నాడే పోలీసు వుద్యోగంలో చేరుతాడు.

పోలీసుగా అతిని పనులు, అంతకుముందు తన అన్నను భయపెట్టి నోరుమూయించిన ఒక దొంగలముఠా వ్యవహారాలకు అడ్డం వచ్చి వాళ్లు అన్నమీద హత్యాచోరీ నేరాల ఆరోపణల బులాపుకు అవసరమయిన సాక్ష్యాన్ని సమకూర్చుతారు, ఫలితంగా తమ్ముడు అన్నకు బేడీలు వేయడం, దానితో మామూలు మనుష్యులువచ్చి ఒక పాట పాడి నంతకాలంవుండి మానిపోవడం, తరవాత, దేశానికి పోలీసుల అవసరాన్ని ప్రశ్నించే విధంగా, అన్న రిక్షావాళ్ళసాయంతో దొంగలముఠాను పట్టుకోవడం అన్నీ బొంబాయి ఫక్కీలో జరిగిపోతాయి.

అన్నగా రామారావు, తమ్ముడుగా రమణమూర్తి, అన్న భార్యగా జేవిక, ఏ పర్యోదయ ఉద్యమ నాయకుడుగానో ఎంతో రాణించివుండే పోలీసు కమీషనర్ గా గుమ్మడి సమర్థంగా నటించారు. హాస్యాన్ని రేలంగి, దౌష్ట్యాన్ని ఆర్. నాగేశ్వరరావు వారికలవాటైన విధంగా పోషించారు. ఛాయాగ్రహణం, సామాన్యస్థాయిలో వున్నది. దర్శకత్వం కథానిర్మాణం, ఎరువు సరుకునా టోకుగా తెచ్చుకొని, చిత్రాన్ని బొంబాయి శీకాలచిత్రాల మక్కీగా తయారుచేయుడంలో విజయంపొందాయి. ప్రధాన పాత్రధారుల సమర్థమైన నటజేగనకలోపించి వున్నట్లయితే చిత్రంలో కొత్తగా చూడవలసినది ఏదీ వుండేది కాదు.

ఈ చిత్రానికి శ్రీ సి. ఎస్. రావు (మంచి మనసుకు మంచిరోజులు ఫేమ్) దర్శకత్వం వహించారు. కథను శ్రీ సదాశివబ్రహ్మం గారు కూర్చారు. మాటలుకూడా వారే వ్రాశారు. పాటలు, శ్రీ శ్రీ కొసరాజు, సదాశివబ్రహ్మంగార్లు వ్రాశారు. సంగీతం ఘంటశాల వారి పుణ్యం. రేలంగిగారి మితులు మించని హాస్యం అక్కడక్కడ కల్పించిన అహ్లాదకర సన్నివేశాలతో, ఎన్. టి. రామారావుగారి చప్పట్లు వాకర్షించే ఉపన్యాసాలతో, పామర జనరంజకం కాగల చిత్రం శభాష్ రాముడు.

———

నాటక సమీక్ష

రక్తకన్నీరు

*** భద్రం ***

రక్తకన్నీరు నాటకాన్ని సినిమా నటుడు నాగభూషణం (ఏదినిజం)గారి బృందం ఈ నెల 1 తేదినుంచి నెల్లూరులో వరసగా వారంరోజులు ప్రదర్శించింది. 3తేది ప్రదర్శనాన్ని గురించి 'భద్రం' మాటలు: —సం. జ రై.

ఆంధ్రదేశంలో నాటకాలు చూసేవాళ్ళ కరువులేదు. అభినయించి, ఒప్పించి, మెప్పించేవారి కరువు కూడా వున్నట్లు లేదు. ఆంధ్రనాటకరంగానికి సంప్రదాయాల కొరత, కీర్తి కొరతకూడా లేవు. అయినా ఈ రోజు తెలుగు నాటకాల విషయంలో మూతాటలు మీసాలకీ సంపెంగనూనె రాసుకొనేవారు అనిదప్ప చెప్పుకోనేందుకు ఇంకేం కనబడడంలేదు.

సినిమాలొచ్చిన తర్వాత, అవి చౌక (కొందరి ప్రకారం చౌకబారు) వినోదం విరివిగా, విస్తృతంగా సరఫరాచేయడం మొదలుపెట్టిన తర్వాత, అందులో వున్న వారి దగ్గర డబ్బు పేరుకుంటున్న సౌలభ్యం నాటకాలవాళ్ళ దృష్టిలో పడింతర్వాత, నాటకాలకి పెద్దదెబ్బ తగిలిందని, ఆ విషయాలు తెలిసినవాళ్ళంటారు, ఇది మనం ఒప్పుకున్నా ఒప్పుకోకపోయినా, నాటకాలంటే ఇష్టంవున్నవారం అయితేమాత్రం, నేటి తెలుగునాటకరంగం స్థితికి వారితోపాటు విచారించకుండామాత్రం వుండలేం.

ఆంధ్రనాటకరంగం ఇంకా ఉద్యోగ విజయాల కాలంలోనేవున్నది. ప్రదర్శనా విధానాలలో, దృక్పథంలో ఇంకా అ వాసనలు మన నాటకాలను అంటిపెట్టుకొనే వున్నాయి. ప్రజ్ఞావంతులు, మేధావులు, ఏ రైనా చెప్పగలిగి, చెప్పాలనుకునేవారు ఈరోజు నాటకాలు వ్రాయడంలేదు. అనుభవంతో పాటు, ప్రయోగాపక్తి, నూతనత్వం అంటే అభిలాషవున్న దర్శకులు నాటకరంగంలోలేరు. వీరు పుట్టుకురావడానికి, పెరిగి, మేధస్సు వికాసం పొందడానికి అనువైన అవకాశాలు సృష్టించగల సమాజాలు, వ్యవస్థలు లేవు. అందుచేత, వర్తమానానికి అలంకారంగా, భవిష్యత్తుకి ఆదర్శంగా వుండే నాటకం, ఈ పది పదిహేనేళ్ళలో ఏది పుట్టలేదు.

ఈ పరిస్థితిని సరిదిద్దాలని ప్రభుత్వపరంగా ఇప్పుడు కృషి జరగకపోవడంలేదు. కాని ఆ కృషికి కనీసం తెలుగునాటకాలకు సంబంధించినంతవరకు అఖండవిజయా లేవీ లభించలేదు. ఆ కృషి ఇప్పుడు జరుగుతున్న పద్ధతులమీదనే జరిగితే ఇకముందు లభిస్తాయన్న ఆశలకు కూడా ఆస్కారంలేదు.

ఈ విషయాలన్నిటిదృష్ట్యా నాగభూషణం గారు (ఏదినిజం?) మళ్లీ తెలుగు నాటకాలకి కాళ్లివ్వడానికి చేస్తున్న కృషిని మెచ్చుకోకుండా ఉండడంచాలా కష్టమైనపని. మూడు సంవత్సరాలక్రితం వారు ఆ కృషిని ప్రారంభించారు. దాపరికంలేకుండా వారే చెప్పినట్లు కొంత స్వార్థం ఉన్నా, వారా కృషిని తెలుగునాటకాలకి క్రొత్త తీరుతెన్నులు కల్పించేందుకే ప్రారంభించి, అంతకుముందే ఆరవంలో సినిమాగా, నాటకంగా విశేష ప్రచారంలోకి వచ్చిన రక్తకన్నీరు నాటకం తీసుకొని, తెలుగునాటకాల్లో సామాన్యంగా రసాలపోషణకి భంగం కల్పించే పెద్దలోకం—సీనుకి సీనుకి మధ్యవుండే ఆలస్యాన్ని — నివారించుకొని, అనుభవంగల నటులతో, ఇతర సహాయకులతో ఒక బృందాన్ని సమకూర్చుకొని, ఆంధ్రదేశం అంతటా ప్రదర్శనాలివ్వడం ప్రారంభించారు. వెళ్ళినచోటల్లా జనం ఆయన కృషిని ఆదరించారు.

నాగభూషణంగారు రక్తకన్నీరులో రంగాలంకరణ చాలా పొదుపుగా చేశారు. ఒకటికి నాలుగు తెరలు, ఒకటో రెండో 'ప్రాప్స్' మాత్రం వాడుకుంటూ, కావలసిన వాతావరణాన్ని సృష్టించుకొంటూ, రంగంమీద ఉన్న 'చరి' హంగును కనీస పరిమితికి తగ్గించారు. దీనివల్ల కేవలం ఒకతెర ఎత్తిగాని, దింపిగాని, ఒక కుర్చీ ఉంచిగాని, తీసేసిగాని, కన్నుమూసి తెరిచేలోగా రంగాల మార్పును సాధ్యంచేసుకొన్నారు. దీంతోపాటు నీడ బొమ్మలు, మాజిక్ లాంటర్న్ బొమ్మలు, ఇతర ఉపాయాలు ఉపయోగించుకొని సామాన్యంగా తెలుగునాటకాల్లో కనబడనివి అనేకం చూపించారు. శబ్దశక్తులనుకూడా విరివిగా వాడుకొని, నటనకి బలం చేకూర్చుకొన్నారు.

రక్తకన్నీరు నాటకంలో అన్నిరకాల వారిని ఆకర్షించేవి చాలా అంశాలున్నాయి. మనం అనుకొనే మంచి అంతిమ విజయం ఈ నాటకం కథలో సారాంశం. పెద్దవారిని నిర్లక్ష్యంచేసి పాడైపోయిన మనిషి కథ అది. అందులో ప్రధాన పాత్రలు వ్యక్తులుగా కన్నా చిహ్నాలుగా కనబడతారు. ఇక సంఘంలో బాధితులని వగచేవారికి సంతృప్తి నిచ్చే, సంఘంమీద, రాజకీయాలమీదా నాగభూషణంగారి, నిసుర్లు ఉన్నాయి. వీటన్నిటితోపాటు ఆశ్చర్యకరమైన ముగింపు ఉన్నది. కథలో ఈ ఆకర్షణలు, ప్రదర్శనలో నాగభూషణంగారు తొలగించిన సామాన్య లోపాలు, ప్రవేశపెట్టిన క్రొత్త విశేషాలు రక్తకన్నీరును చూసేందుకు చాలా బాగా చేసాయి.

కాని, సాంకేతిక విశిష్టత, నూతనత్వం, నాటకానికి ఒక హంగు మాత్రమే. నాటకం నిజంగా రక్తికట్టాలంటే మంచి కథతో పాటు ఒప్పించే అభినయాలుకూడా ఉండాలి. రక్తకన్నీరు నాటకాన్ని ఈ బృందం ఇంతవరకు 120 సార్లు ప్రదర్శించారట. అందువేత ప్రధానభూమికలు నిర్వహించిన వారిలో అలవాటు చిహ్నాలు చాలాకన్పించాయి. నాగభూషణంగారి కంఠంలో చలనం కనబడలేదు; మొదటినుంచి చివరిదాకా ఒకే సమాన స్థాయిలో అది సాగిపోయింది. ఇక శాంతి సాధ్వమణి, పతివ్రతా శిరోమణి, గోపాల్ పతిమణి ఇందిర 'ఒల్లెటూరి' రైతని, చదువు నాగరికత తెలీని పశువని గోపాల్ అవహేళన చేసుకొన్న ఇందిర, చేతివేళ్ల గోళ్లను [illegible] సేవకుడు రమణ. ఇక్కడ శాస్త్రిగారి. విశాలాంధ్ర ఆయన మాస్తభూషణం! ఎవరన్నా ఏమా చేతిలోని ఏమిటది అని అడిగితే ఉన్నది విశాలాంధ్రే) అయినా 'రండో'... అని చెప్పడం అలవాటు. కన్నీళ్లు కార్చేందుకు స్త్రీలు పుట్టిన హిందూదేశంలో పుట్టిన ఇందిర, ఇక దానికి ఎలాగా రాసిపెట్టలేదు కదా అని కాబోలు, తనదీనా, కావలసినవన్నీ ఎవరూ అడగక పోయినా, తొలి పన్నిమాట్ల నిర్వహించింది. ఇది కేవలం ఈ నెల 3న రక్తకన్నీరు ప్రదర్శనంలో నటుల కృషి ఇంకా రాణించి ఉండేది. కథ బాగా రక్తి కట్టించుకు వీలుండేది.

రక్తకన్నీరు ప్రదర్శనంలో నాగభూషణంగారు నాటకీయతను తగ్గించేందుకు చాలా ప్రయత్నం చేశారు. అందుకు వారు సినిమా సంప్రదాయాలను అనుసరించారు. సినిమాలే నాటకాల వాసనను ఇంకా వదలించుకోలేక పోయిన ఈరోజుల్లో ఈ ప్రయత్నం ఫలితాలేవిధంగా వుంటాయో వేరే చెప్పనక్కరలేదు. నాగభూషణంగారు ఒక క్రొత్త ప్రయత్నం చేయడానికి సాహసించారు. అది ఫలించాలనే మాకోరికా కాబట్టి, సాధ్యమైనంతవరకు క్రొత్తదనంకోసం, సాధనమే సాధ్యంగా గలవారిని ఆశ్రయించవద్దని, నాటకత్వంకోసం తమ కృషిని సాంకేతికాలకు అను వ్యాపింపజేయమని, క్రొత్త కథలు, నటులు వెలుతురులోకొచ్చే [illegible] కూడా దృష్టిలో ఉంచుకోవాలని విజ్ఞప్తి.

———

కట్టబొమ్మన స్మృతి చిహ్నం

ఉరితీయబడిన గ్రామంలో 26 అడుగుల స్థూపం:

తెలుగుల బిడ్డ, తమిళుల వీరుడు, స్వాతంత్ర్య సమరపు తొలి వీరులలో ఒకడు కట్ట బొమ్మనను ఈస్టిండియా కంపెని ఉరితీసిన గ్రామం కట్టయ్యార్‌లో 26 అడుగుల ఎత్తు స్తంభాకార స్మారకచిహ్నాన్ని నెలకొల్పేందుకు కృషి జరుగుతున్నది.

ఈ కాలపు సంఘటనలన్నీ చెక్కివుండే ఆ చిహ్నానికి మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్ శంకుస్థాపన చేస్తారు. పర్తా బూనికయే ఖర్చంతా తమిళ నటుడు శివాజీగణేశన్ భరిస్తారు.

కమ్యూనిస్టుల వింతకథ

(3వ పేజీ తరువాయి)

[illegible]గా – నెల్లూరుజిల్లావారికి కొంచెం కుడి ఎడమగా, గిరిడీకి ఎదురుగావున్న [illegible] పైన [illegible] దేవాలయాలను [illegible] యాత్రికులెక్కువ [illegible] – [illegible]. ఈ జైన దేవాలయాల్లో [illegible] పైన [illegible] సర్వ్యాయము కొల్లగా దాటుతుంది.

పాట్నానగరం

పాట్నాపట్నం 7 మైళ్ళవరకు గంగానది వెంట పాకిపోతుంటుంది. పూర్వ పూర్వాన ఒకవైపు గంగ రెండవవైపు దగాలను కోటలోని వస్తుంటాయి. గంగపొంగినపుడు వీధుల్లోకి నీళ్ళు రావచ్చు. పట్టణమంతా ఒకటే ఇరుకైన పెద్దబజారు. ఇక్కడ గంగలోతు 200 అడుగులుంటుంది.

రాజగృహముయొక్క నలందాయొక్క శిథిల శిల్పాలను బుద్ధగయానూ, మహావీరుడు తన పాదస్పర్శచే పునీతం చేసినట్లు, వారు నీడదీప్పి కూర్చుండిన వటవృక్షాలు నేటికీ వున్నట్లు ఇక్కడి ప్రజల నమ్మకం. బోధగయలోని మర్రి చెట్లు అంట్లనే కదా మనం బౌద్ధుల స్నేహచిహ్నంగా తూర్పు ఏషియా దేశాలన్నిటికీ పంపుతుండేది! జిల్లా బోర్డు కట్టించ నడుస్తుండే ఏకైక రైలుమార్గం బీహారులోని ముఖ్యమైనవింత. ఎక్కడ ప్రయాణీకులు కనపడితే అక్కడ ఆగుతుంటాయి ఈ జిల్లాబోర్డు రైలుపెట్టెలు. మనుషులతోపాటు వారికి కావలసిన కట్టెల మోపులుకూడ ప్రయాణం సాగిస్తుంటాయి.

బీహారు శాసనసభ్యులసంఖ్య 317. రాంచీ విశాలమైన అందమైన నగరం. ప్రభుత్వం పాట్నాకు బీహారుకుమధ్య 6 నెలలకోసారి ప్రయాణంచేస్తుంది సంవత్సరానికి 3 లక్షల అనవసర ఖర్చుతో.

శ్రీ కృష్ణసిన్హా

నాలుగుకాళ్లూ చేరచిక్కితే సింగులంతా "సింహ"లే అవుతుంటారు బీహారులో – తెలుగు దేశంలో "రెడ్లు" అయినట్లు. ఇప్పుడు బీహారును పాలించేది శ్రీకృష్ణసిన్హా. అధికారానికి నాలుగైదు సంవత్సరాల క్రిందటివరకు ఇతనితో పోటీచేస్తుండి చనిపోయిన అనుగ్రహ నారాయణసిన్హా చాల మంచివాడంటారు జనం. వృద్ధాప్యమువల్ల చాల బలహీనడగుచున్న శ్రీకృష్ణసిన్హా శెలవు పుచ్చుకుంటే బాగుండునని చాల మంది అంటున్నారు. తన తరువాత తనంతటి వానిని [illegible] వెదుకుతున్నానని ముఖ్యమంత్రి జవాబు. [illegible] తరువాత [illegible] కనపడ్డప్పుడు సిన్హాపెనక సిన్హా కనపడతాడని ఒక స్నేహితుడు చెప్పి నవ్వాడు. దేశం గొడ్డుపోయిందనే ముసలివాళ్ల నమ్మకం! ముఖ్యమంత్రికి ఎదురుతిరిగిన కృష్ణవల్లభ సహాయ్ 3 సంవత్సరాల క్రిందటివరకు [illegible] రివిన్యూమంత్రిగా ఉండినప్పటికీ వున్నపదవినికూడ ఊడగొట్టుకున్నాడు. ఇక్కడి హరిజనమంత్రి భోలాశాస్త్రి రాష్ట్రంలో మంత్రులైన ఇతర హరిజనులవలెకాక సంస్కృతి కలిగి ఉండెను. వినయవంతుడైన విద్వాని.

జార్ఖండ్ పార్టీ

బీహారు జనసంఖ్య 4 కోట్లు. 317 శాసనసభ్యులలో ప్రజాసోషలిస్టులు 33 మంది. 8 మంది ఎర్రజండావారు. ఒక్కడు లోహియాయిస్టు. 26 జార్‌ఖండువారు. మిగతవారంతా కాంగ్రెసువారే. ఉత్తర ప్రదేశానికి బీహారు ఆనుకొనివున్నప్పటికీ లక్నోగాలి పాట్నావరకు ఇంకావీచినట్లు కనబడలేదు. ఈ రాష్ట్రంలోని [illegible] అంతా క్రైస్తవ మిషనరీలకు తావాలం చేసేముందా, ఓరాం వంటి ఆదివాసుల ఆదివాసీపార్టీ అయిన జార్‌ఖండ్ వారిదే. వీరి నాయకుడు జయపాల్‌సింగు, హిందీలో ఏకధారగా ఉపన్యసించగలడు. వందసంవత్సరాలనుండి కళాశాలలు, ఆసుపత్రులు పెట్టి లక్షలకొలది మందిని జాతిని మతంలోకి కలుపుకున్న మిషనరీలు సింగును అమెరికాలో చదివించారు. బీహారులోని ఆదివాసీలకు ప్రత్యేకించిన 27 శాసనసభ సీట్లలో కాంగ్రెసు గెలువగలిగింది ఒక్కటే. జార్‌ఖండు (జార్ అనే ఆదివాసుల కులదేవత) సహాయపడదంటే హోంజయి నినాదమేకాని రాంచీలో గెలిచివుండలేదు. మిల్లుల కోటీశ్వరులు ఇక్కడకూడ ఆతనికి సహాయకర్తారనబోయింది.

ఇదీ లోకవృత్తం

(5వ పేజీ తరువాయి)

ఇరుగుపొరుగువారుగానే వర్తనం జరుగుతూ వుంటుంది. చైనా 'దండయాత్ర' చేయదని ఆయన అభిప్రాయం.

'దండయాత్ర' చైనా ఎన్నడూ చేయదు. వీలైనమటుకు చైనా సరిహద్దును చక్కబెట్టుకుంటున్నది. చక్కబెట్టుకునేముందు 'పంచశీల' ప్రకారం ఎదటివారితో అందులో మిత్రులైనవారితో మాట్లాడకనేదేమంటారా, అంతదూరం సిద్ధాంతాన్ని నమ్మరించే ప్రపంచ మిది కాదుగనక, వేళ్లుగులోనే క్రియాకలాపం జరిపించుకోవడమైనది. యుగోస్లావియా యిదే సందర్భాలకొని చైనా అక్రమ వర్తనను ఖండించింది. రష్యా – అమెరికాలు కలిసి ప్రపంచశాంతి చర్చించుకునే సమయంలో యిట్లాచేయడం తప్పు అని చెప్పకతప్పదా అని టిటో అన్నాడు. చైనా లోగడ యుగోస్లావియా విషయమై అధిక్రమసంగం గావించింది; దానికిది జవాబు కావచ్చును.

◆ ◆ ◆

కృశ్చేవ్ అమెరికా వెళ్లేముందు అదేశపు ఒక పత్రికలో శాంతియుత సహజీవనంమీద వ్యాసం వ్రాయవలసిందని కోరగా వ్రాసాడు. యుద్ధమంటే ఈ పరిస్థితుల్లో ప్రళయంగనక శాంతియుత సహజీవనంలో రష్యన్లు నిశ్చలమైన విశ్వాసాన్ని కలిగివున్నారనీ, అన్ని దేశాలవారికీ నిజంగా అదేమంచిదనీ ఆయన అన్నాడు.

అంతవరకు బాగానేవుంది. కాని ఈ 'సహజీవనం సమయం'లో ఒకరొకరు మింది ఎదటివార్ని ఎందుకుగాకుండా చేయడానికి చేసేప్రయత్నాల మాటేమిటి? అవి ఆగుతవా?

ఒకరొకరం నాశనం చేయలేము–అందువల్ల ఒకరొకరు అర్థంచేసుకుని, శాంతిమయ వాతావరణంలో తమ శక్తిద్వయంలోనుంచి సహజంగా మూడవశక్తి ఏదైనా రావడానికి వీలుంటుందేమో వీరు ఆలోచించారా?

వారి విధానంనాశనంగానూ, అదెప్పుడు కాల్లోకలిసి నాకు నిద్రపడుతుందా అని ఒకరొకరు లోలోపల నిందించుకుంటూవుంటే శాంతియుతమైన సహజీవనం ఎట్లా ఏర్పడుతుంది?

రష్యా–అమెరికాలకు ఈ 'బుద్ధి' చెప్పే పెద్దల అవసరమున్నది నేడు.

◆ ◆ ◆

ఇక్కడ మనం సీలింగులనీ, కో-ఆపరేటివ్ ఫార్మింగ్ అనీ కొట్టుకుంటున్నా, కమ్యూనిస్టు దేశాలలో ఇదివరకున్న వ్యవసాయ సహకార సంఘాలను రద్దుచేసారని చెప్పకున్నారు. అదంతా నిజమే కాని మళ్లీ రుమేనియాలో ప్రళయం మొదలైనది.

వ్యవసాయంలో మనిషిని మనిషి పీడించరాదుగనక కూలినిపెట్టకుండా ఆలు, మగడు, పిల్లలు ఎంతో భూమిని సేద్యం చేసుకోగలరో అంతే భూమిని ఆ కుటుంబానికి వుంచుతారట. ఈ లెక్కన మిగిలిన భూమినంతా ప్రోగుచేసి సహకారక్షేత్రాలు పెట్టించి భూమిహీనులకందరికీ పనిచూపుతారు.

ఈ పథకం అమలుజరగడానికి ఆటంకం ఏమాత్రం ఎవరు జరిపించినా, వారికి తగిన శాస్తి వుండబోవున్నది!

రుమేనియా గ్రామసీమలు ఏ తీరుగా వృద్ధిపొందుతవో, ఈ ప్రయోగం పరిణామమేమిటో చూడవలసి యున్నది. ఇండియా ప్రభుత్వం వచ్చేసంవత్సరం అక్కడికి డెలిగేషను పంపవచ్చును!

రుమేనియాలోని ఈ నూతన వ్యవసాయిక శాసనం ప్రకారం భూమిని కవుళుకిచ్చే వీలుకూడా లేదు. చేతనైతే చేసుకో, లేకుంటే విడిచిపెట్టు.

వార్తలు–వ్యాఖ్యలు

(3వ పేజీ తరువాయి)

సంబంధాలు చెడిపోవుటకు గల కారణాలను శ్రీయుతులు కుంబ్రా, ఫ్రాంక్ ఆంథోనీ, మహాంతి, బ్రజ్ రాజ్ సింగ్ గారలు, కమ్యూనిస్టు, ప్రజాసోషలిస్టు పక్షాల పార్లమెంటు సభ్యులు అడిగినప్పటికీ ప్రధాని బహిర్గతం చేయలేదు. పార్లమెంటులో తాను పూర్వం చేసిన ప్రకటననే పునరుద్ఘాటించారు. కాని నిజమైన కారణాలు తనకూ గోచరం కావడం లేదని ప్రధాని చెప్పడంవల్లనే, రక్షణశాఖా మంత్రికీ, సైన్యాధ్యక్షునికీ మధ్య తీవ్రమైన విభేదాలు గలవని స్పష్టమౌతున్నది. ఏవో కొన్ని చిన్న ప్రమోషన్ల విషయంలో వచ్చిన తగాదా అయితే యింతపెద్ద రగడజరగనే జరగదు. ఈ రాజీనామాకుగల అసలు కారణాలు దాగివున్నవి.

మన రక్షణమంత్రి శ్రీకృష్ణమీనన్ అన్ని వర్గాలవారి విశ్వాసాన్ని చూరగొన్నవాడు కాడు. ఆతనిపై ద్వేషంవున్నవారు చాలమంది వున్నారు. కృష్ణమీనన్ కమ్యూనిస్టు పక్షపాతి అని దేశంలో చాలమంది అనుమానం. ప్రపంచ సమస్యలకు సంబంధించి, కమ్యూనిస్టు రాజ్యాలపట్లనే ఆయన అభిమానం చూపుతున్నందువల్ల, ఆ నమ్మకం బాగా దృఢపడిపోయింది. చైనా విషయంలో తనది పూనాటివైఖరి కాదని, శ్రీకృష్ణమీనన్ ఎంత గట్టిగా ప్రకటించినా, కృష్ణమీనన్ రక్షణశాఖద్వారా రాజకీయవాదుల విశ్వాసాన్ని పునఃప్రతిష్ఠ చేసుకోలేడేమోననిపిస్తోంది. అసలు ప్రధాని శ్రీ నెహ్రూగారే రక్షణశాఖను నిర్వహించడం శ్రేయస్కరమని లేదా దేశంలోని అన్నివర్గాలవారి ఆదరాభిమానాలను చూరగొన్న వ్యక్తిని, విశ్వాసపాత్రుని రక్షణశాఖామంత్రిగా నియమించి, మన సైనికదళాల ఐక్యతను కాపాడడం తక్షణావసరమని పెక్కుమంది అభిప్రాయం.

పి. వి. జి. రాజు

(5వ పేజీ తరువాయి)

చేయుటానికి "పి. వి. జి. ప్రమాదం" వచ్చిపడుతున్నదాని అని రాజకీయజ్ఞుల సందేహం.

ఆంధ్ర కాంగ్రెసులో నిన్నటివరకు ముఖ్యమంత్రిమాటకు యెదురాడే ధైర్యం ఎవ్వరికీలేదు. ఎవరేమిచేసినా యెక్కడికక్కడ సర్దుకుపోవాలేగాని పలికినవారులేరు. కాని రాజాజీ నాయకత్వాన స్వతంత్రపార్టీ అవతరణతో దేశం నాల్గుమూలల నెహ్రూ ప్రభుత్వ 'సంస్కరణ'ల'ను ఎదుర్కొనుటకు ప్రతిఒక్కరూ ముందుకొస్తున్నట్లే, ఆంధ్ర కాంగ్రెసు పిల్లికి గంటకట్టటానికి సాహసించిన కమ్మ, రెడ్డేతర కులాల సమ్మక్కితో ధనదర్పంగూడవున్న పి. వి. జి. కాంగ్రెసు ప్రవేశం నేటి అధికార కాంగ్రెస్‌వారికి ప్రమాదసూచకమేననిపిస్తోంది. 1962 నాటికి యే 'రాజా' రాజ్యమవుతుందో!

నూరేళ్లు జీవించాలంటే

(5వ పేజీ తరువాయి)

సకాలానికి ఆహారం తీసుకోండి. సరాసరి ఆరు, ఎనిమిది గంటలు నిద్రపోండి. బయట గాని, ఆఫీసులో గాని ఎనిమిదిగంటలకు తక్కువకాకుండ పనిచేయండి. రోజు సాయంకాలంపూట దూరం నాలుగు మైళ్లకు తగ్గకుండా నడవండి. విశ్వేశ్వరయ్యగారు యీనాటికీ ఒక మైలు నడుస్తారు. ఉద్యోగం చేసేటప్పుడు నడకకు వ్యవధి దొరకకుంటే, తన యింటి ఆవరణంలోనే 20 నిముషాలసేపు పచారుచేస్తేవారట. ఆరోగ్యానికి తగిన చర్యలు తీసుకోవలెను–నిర్ణీత కాలవ్యవధిలో డాక్టరుచేత పరీక్ష చేయించుకోవడం, శరీరాన్ని మనస్సును వుత్సాహంగా వుంచుకోవడం అవసరం. విలాసాలను, జీవిత సుఖాలను పరిమితి పరచుకోవాలె-ఇవీ విశ్వేశ్వరయ్యగారి సూచనలు. క్రమబద్ధమైన అలవాట్లు విజయవంతమైన జీవితానికి అవసరం.

భావతరంగాలు

(మొదటిపేజీ తరువాయి)

రాష్ట్రంలోని తమ అనుచరులను, వారి చర్యలను అదుపులో పెట్టగలిగిన నాయకత్వాన్ని అఖిలభారత కాంగ్రెస్ సంఘం సృష్టిస్తేతప్ప, సంస్థ మనుగడ చాలా కాలం సాధ్యపడదు; నేటి పరిస్థితే కొనసాగితే రాష్ట్రాలలో కాంగ్రెస్ సంఘాలనుగాని, ప్రభుత్వాలనుగాని అఖిలభారత కాంగ్రెస్ సంఘం అదుపులో పెట్టలేదు.

కోటలో మంత్రుల కార్యక్రమం

ముఖ్యసవరణలు

1 తేది కోటలో మంత్రులు శ్రీ బ్రహ్మానందరెడ్డి - సంజీవయ్యగార్ల కార్యక్రమానికి సంబంధించి 4 తేది సంచికలో ప్రకటించబడిన మా వార్తల్లో కొన్ని పొరపాట్లు దొర్లినవి.

శ్రీమతి నల్లపరెడ్డి వెంకటలక్ష్మమ్మ ప్రసూతివార్డుకు 10 వేలు యిచ్చింది వారు, ఎన్. బాలకృష్ణారెడ్డిగారుకాదు, కోట శ్రీ నల్లపరెడ్డి బాలకృష్ణారెడ్డిగారు. అట్లనే హైస్కూలుకు శ్రీమతి దువ్వూరు రమణమ్మగారిచ్చింది నాలుగెకరాలు గాదు; ఐదెకరాలు. హరిజనగృహాలకు ప్రవేశోత్సవం జరిపింది శ్రీ పెళ్లేటి గోపాలకృష్ణారెడ్డిగారుకాదు; శ్రీ పొన్నలూరు [illegible] రాఘవరెడ్డిగారు. పంచాయితీ కార్యాలయ భవనానికి శంకుస్థాపన చేసింది శ్రీ పాదిలేటి వెంకటస్వామిరెడ్డిగారుగాదు, మంత్రి శ్రీ దామోదరం సంజీవయ్యగారు.

ఈ పొరపాట్లకు చింతిస్తూ, సవరణలను గమనించవలసిందిగా పాఠకులను కోరుతున్నాము. —సం. జ. రై.

Edited, Printed and Published by N. Sree Ramamurthy at the Zamin Ryot Press, 170, Thipparajuvari Street, Nellore.